# యెహోషువ గ్రంథము

రెండవ పాఠము

## విజయవంతముగా స్వాధీనము చేసుకొనుట

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక

ఉపోద్ఘాతం ..... 1
విజయము కొరకు సన్నాహములు ..... 2
**నిర్మాణము మరియు విషయములు ..... 2**
దేవుని ఆజ్ఞలు ..... 2
యెహోషువ యొక్క ఆజ్ఞలు ..... 3
ఇశ్రాయేలు యొక్క విధేయత ..... 3
**వాస్తవిక అర్థము ..... 3**
దైవిక అధికారము ..... 3
దేవుని నిబంధన ..... 4
మోషే ధర్మశాస్త్రము యొక్క ప్రామాణికత ..... 4
దేవుని అసాధారణమైన శక్తి ..... 5
ఇశ్రాయేలువారందరు ..... 6
రెండు పట్టణముల మీద విజయములు ..... 6
**నిర్మాణము మరియు విషయములు ..... 7**
యెరికో పట్టణము ..... 7
హాయి పట్టణము ..... 9
నిబంధనా నూతనీకరణ ..... 10
**వాస్తవిక అర్థము ..... 11**
దైవిక అధికారము ..... 11
దేవుని నిబంధన ..... 12
మోషే ధర్మశాస్త్రము యొక్క ప్రామాణికత ..... 12
దేవుని అసాధారణమైన శక్తి ..... 13
ఇశ్రాయేలువారందరు ..... 14
రెండు కూటమిల మీద విజయములు ..... 15
**నిర్మాణము మరియు విషయములు ..... 16**
కూటమిల యొక్క అవలోకనము ..... 16
విజయముల అవలోకనము ..... 16
దక్షిణ కూటమి మీద విజయములు ..... 16
ఉత్తర కూటమి మీద విజయములు ..... 17
**వాస్తవిక అర్థము ..... 17**
దైవిక అధికారము ..... 17
మోషే ధర్మశాస్త్రము యొక్క ప్రామాణికత ..... 18
దేవుని అసాధారణమైన శక్తి ..... 18
ఇశ్రాయేలువారందరు ..... 20



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

క్రైస్తవ అనువర్తనము ........................................................................................ 21
ఆరంభము ........................................................................................................21
కొనసాగింపు ....................................................................................................23
నెరవేర్పు ........................................................................................................25
ముగింపు ........................................................................................................ 26

# యెహోషువ గ్రంథము

రెండవ పాఠము

విజయవంతముగా స్వాధీనము చేసుకొనుట

## ఉపోద్ఘాతం

నేటి ఆధునిక క్రైస్తవులను ఎక్కువగా ఇబ్బంది పెట్టు పాత నిబంధన వాక్యభాగము ఏదైనా ఉంది అంటే, అది యెహోషువ గ్రంథములో ఇశ్రాయేలు వాగ్దాన దేశమును స్వాధీనపరచుకొనుటను గూర్చి వివరించు అధ్యాయములు అయ్యుండాలి. మనము క్రీస్తు ద్వారా యెరిగియున్న ప్రేమగల, కనికరముగల దేవుడు కనాను నివాసులను సమూలముగా నాశనం చేయుటకు ఇశ్రాయేలువారు చేసిన ప్రయత్నమును ఎందుకు సహించాడు. అయితే, ఆధునిక ఆలోచనలకు భిన్నముగా, సహించుట కొరకుగాక, భూమిని స్వాధీనపరచుకొనుటలో ఇశ్రాయేలును ఆజ్ఞాపించినందుకు, నడిపించినందుకు మరియు బలపరచినందుకు యెహోషువ గ్రంథము దేవుని ఘనపరుస్తుంది. మరియు క్రీస్తు అనుచరులముగా, ఈ దృక్పథమును హత్తుకొనుటకు మనము కూడా పిలువబడితిమి.

*యెహోషువ గ్రంథము* అను మన పాఠ్యక్రమములో ఇది రెండవ పాఠము. మరియు దీనికి, ఇశ్రాయేలు భూమిని "విజయవంతముగా స్వాధీనము చేసుకొనుట" అని పేరు పెట్టాము. ఈ పాఠంలో, గ్రంథము యొక్క మొదటి ప్రధాన విభాగమైన, యెహోషువ 1-12 అధ్యాయములను మనము చూద్దాము.

మన మునుపటి పాఠంలో, యెహోషువ గ్రంథము యొక్క వాస్తవిక అర్థమును మనము ఈ విధంగా క్రోడీకరించాము:

> రానున్న తరముల వారు ఎదుర్కొను ఇవే రకములైన సవాళ్లను గూర్చి మార్గనిర్దేశనం చేయుటకు యెహోషువ దినములలో ఇశ్రాయేలు భూమిని స్వాధీనపరచుకొనుటలో సాధించిన జయములను గూర్చి, గోత్రముల స్వాస్థ్యములను గూర్చి, మరియు వారు చూపిన నిబంధనా విధేయతను గూర్చి తెలియపరచుటకు యెహోషువ గ్రంథము వ్రాయబడింది.

మనము నేర్చుకున్నట్లు, యెహోషువా గ్రంథము న్యాయాధిపతుల కాలములో, రాజుల పరిపాలన కాలములో, లేక బబులోను చెర తరువాత కాలములో నివసించిన ఇశ్రాయేలీయుల కొరకు వాస్తవానికి వ్రాయబడింది. మరియు ఈ పాత నిబంధన ఇశ్రాయేలీయులు విజయవంతముగా స్వాధీనమును చేసుకొనుటలో, తమ గోత్రముల స్వాస్థ్యమును సంపాదించుకొనుటలో మరియు నిబంధనా విధేయతను నూతనపరచుటలో సమస్యలను ఎదుర్కొనుచుండగా వారిని నడిపించుటకు ఈ గ్రంథము రూపొందించబడింది.

1-12 అధ్యాయములలో ఉన్న మొదటి ప్రధానమైన విభాగము యుద్ధమునకు సంబంధించి వాస్తవిక శ్రోతలు ఎదుర్కొన్న సమస్యలను ఉద్దేశించి మాట్లాడుతుంది. కనాను దేశమును ఇశ్రాయేలీయులు విరివిగా స్వాధీనపరచుకొనుట వైపుకు దృష్టిని ఆకర్షించుట ద్వారా అది ఇలా చేసింది. ఈ అధ్యాయములు మూడు ముఖ్య భాగములుగా విభజించబడతాయి: 1వ అధ్యాయములో ఇశ్రాయేలు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

విజయము కొరకు సన్నాహములను చేయుట; 2-8 అధ్యాయములలో ఇశ్రాయేలు రెండు పట్టణముల మీద సాధించిన ఆరంభ విజయములు; మరియు 9-12 అధ్యాయములలో రెండు కూటమిల మీద ఇశ్రాయేలు సాధించిన తదుపరి విజయములు.

ఇశ్రాయేలు విజయవంతముగా స్వాధీనముచేసుకొనుటను గూర్చిన మన పాఠంలో ఈ మూడు భాగములను మనము ఒక్కొక్కటిగా చూద్దాము. తరువాత క్రైస్తవ అనువర్తనమును గూర్చిన కొన్ని వ్యాఖ్యలతో ముగిద్దాము. విజయము కొరకు ఇశ్రాయేలు చేసిన సన్నాహములను ముందు చూద్దాము.

## విజయము కొరకు సన్నాహములు

విజయము కొరకు ఇశ్రాయేలు చేసిన సన్నాహములలోని రెండు విషయములను క్లుప్తంగా చూచుటకు మాత్రమే సమయము అనుమతిస్తుంది: మొదటిగా మన గ్రంథములోని ఈ భాగము యొక్క నిర్మాణము మరియు విషయములు, తరువాత దాని వాస్తవిక అర్థములోని కొన్ని అంశములు. దాని నిర్మాణము మరియు విషయములను అవలోకనము చేస్తూ ఆరంభిద్దాము.

### నిర్మాణము మరియు విషయములు

ఇశ్రాయేలు యొర్దాను నదికి తూర్పు దిక్కున ఉన్న మోయాబు మైదానములలో నిలిచియుండుటతో యెహోషువ గ్రంథము ఆరంభమవుతుంది, మరియు ఈ భాగమును యొర్దానుకు అవతల, అనగా "యొర్దానుకు అద్దరి," అని పిలుస్తారు ఈ ప్రాంతములు ఎంత సమృద్ధి కలిగియుండేయంటే, సంఖ్యాకాండము 32 ప్రకారం, రూబేను, గాదు గోత్రములు, మరియు మనష్షే గోత్రములో సగభాగము ఈ భాగములో స్థిరపడుటకు మోషే అనుమతిని కోరి పొందుకున్నారు. అయితే మన గ్రంథము యొక్క ఆరంభ భాగములో, ఇశ్రాయేలును పడమర వైపుకు నడిపి కనాను దేశము మీద విజయమును పొందుటకు సిద్ధపరచమని దేవుడు యెహోషువను ఆజ్ఞాపించాడు. ఈ ప్రాంతమును చాలాసార్లు యొర్దానుకు ఇవతల అని పిలుస్తారు, అనగా "యొర్దానుకు ప్రక్కన."

విజయము కొరకు ఇశ్రాయేలు చేసిన సన్నాహములను గూర్చిన ఈ భాగము మూడు దశలుగా విభాగించబడుతుంది మరియు మన గ్రంథములో రాబోవు ప్రతి యుద్ధమునకు తగిన ఆజ్ఞల వలయమును పరిచయం చేస్తుంది.

#### దేవుని ఆజ్ఞలు

దేవుడు యెహోషువకు ఇచ్చిన ఆజ్ఞలను మొదటిగా మనము 1:1-9లో చదువుతాము. 2వ వచనములో దేవుడు యెహోషువకు ఇలా సెలవిచ్చాడు, "కాబట్టి నీవు లేచి, నీవును ఈ జనులందరును ఈ యొర్దాను నది దాటి ... వెళ్లుడి." తరువాత ఆయన 6, 7, మరియు 9 వచనములలో మూడు సార్లు "నిబ్బరము కలిగి ధైర్యముగా నుండుము" అని యెహోషువకు సెలవిచ్చాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

### యెహోషువ యొక్క ఆజ్ఞలు

తరువాత, మన రచయిత దేవుని నిర్దేశములకు స్పందనగా యెహోషువ ఇచ్చిన ఆజ్ఞలను పరిచయం చేశాడు. 1:10-15లో, యెహోషువ ఇశ్రాయేలును సిద్ధపడమని ఆజ్ఞాపించాడు. 11వ వచనములో, "ఆహారమును సిద్ధపరచుకొనుడి" అని ఇశ్రాయేలీయులకు తెలుపమని అతడు తన అధికారులను ఆజ్ఞాపించాడు. 14వ వచనములో, "పరాక్రమవంతులును శూరులునైన మీరందరు...నది దాటి[పోవుదురు]" అని అతడు యొర్దానుకు ఇవతలకు చెందిన గోత్రములకు ఆజ్ఞాపించాడు.

### ఇశ్రాయేలు యొక్క విధేయత

చివరిగా, మన రచయిత యెహోషువ పట్ల ఇశ్రాయేలు చూపిన విధేయతను గూర్చి 1:16-18లో నివేదించాడు. 16వ వచనములో, "నీవు మమ్మునెక్కడికి పంపుదువో అక్కడికి పోదుము" అని యెహోషువతో చెబుతూ గోత్రములు ఏకగ్రీవముగా విధేయతతో సేవించుటకు పూనుకున్నారు.

విజయము కొరకు ఇశ్రాయేలు చేసిన సన్నాహముల యొక్క మూడింతల నిర్మాణములు మరియు విషయములను దృష్టిలో ఉంచుకొని, ఇప్పుడు వాస్తవిక అర్థమును మనము చూడవలసియున్నది. మన రచయిత తన గ్రంథమును ఈ విధంగా ఎందుకు ఆరంభించాడు?

## వాస్తవిక అర్థము

కనాను దేశమును స్వాధీనము చేసుకొనుటకు ఇశ్రాయేలు చేసిన సన్నాహములను గూర్చి చాలా అనుకూలమైన చిత్రమును చూపుతూ యెహోషువ గ్రంథము ఆరంభమవుతుంది అను విషయమును చూచుట అంత కష్టమైన పని ఏమి కాదు. దేవుని ఆజ్ఞ సూటిగాను, పునర్నిశ్చయతను కలిగించునదిగాను ఉన్నది. యెహోషువ ఆజ్ఞలను పాటించునట్లు గోత్రములన్నిటికి పిలుపునిచ్చాడు. మరియు యుద్ధము కొరకు ముందుకు సాగుటకు ఇవ్వబడిన పిలుపు విషయములో ఒక ఇశ్రాయేలీయుడైనా విముఖత చూపిన సూచన ఒకటి కూడా కనిపించదు. స్పష్టముగా, యెహోషువ యొక్క వాస్తవిక శ్రోతలు తమ ఎదుట నిలిచియుండిన అనేక విరోధులను ఎదుర్కొనుచుండగా, దేవుని ఆజ్ఞకు యెహోషువ మరియు ఇశ్రాయేలు స్పందించిన విధానమును వర్ణించు ఈ కథనమును అనుకరింపవలసియుండెను.

### దైవిక అధికారము

ఈ అధ్యాయమును మనము మరింత దగ్గరగా చూసినప్పుడు, మన రచయిత యొక్క అనుకూలమైన పరిచయం తన గ్రంథములో తరచుగా కనిపించు ఐదు అంశములను పరిచయం చేస్తుంది అని మనము కనుగొంటాము. మొదటి స్థానములో, 1వ అధ్యాయములో విజయము కొరకు సన్నాహములను గూర్చి తానిచ్చిన కథనములో, ఇశ్రాయేలు చేసిన సన్నాహముల వెనుక ఉన్న దైవిక అధికారమును అతడు ఉద్ఘాటించాడు. దేవుని ఆజ్ఞల యొక్క ఆరంభ సన్నివేశము 1వ వచనములో, "యెహోవా ... యెహోషువకు ఈలాగు సెలవిచ్చెను" అను మాటలతో మొదలవుతుంది. యెహోషువ ఇచ్చిన ఆజ్ఞల వెనుక దేవుని అధికారము ఉన్నది అని ఈ మాట స్థాపిస్తుంది. ఇదే విధముగా, 5వ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వచనములో "నేను మోషేకు తోడైయుండినట్లు నీకును తోడైయుందును" అని చెబుతూ స్వయంగా దేవుడు మోషే వారసునిగా యెహోషువను గుర్తించాడు. 17వ వచనములో "మోషే చెప్పిన ప్రతి మాట మేము వినినట్లు నీ మాట విందుము" అని ఇశ్రాయేలు ప్రజలు స్పందించినప్పుడు ఇశ్రాయేలు చూపిన విధేయతలో కూడా ఈ అంశము ఉద్ఘాటించబడుటను మనము చూస్తాము. విజయము కొరకు ఇశ్రాయేలు చేసిన సన్నాహములను వాస్తవిక శ్రోతలు గంభీరముగా పరిగణించాలి, ఎందుకంటే దేవుడు మరియు మోషే యొక్క వారసునిగా దేవుడు ఏర్పాటు చేసిన యెహోషువ ఈ సన్నివేశములను నిర్దేశించాడు.

## దేవుని నిబంధన

రెండవదిగా, విజయము కొరకు యెహోషువ చేసిన సన్నాహములు దేవుని నిబంధన యొక్క ప్రాముఖ్యతను కూడా ఎత్తిచూపాయి. దేవుని ఆజ్ఞల యొక్క ఆరంభ సన్నివేశములో, అనగా 6వ వచనములో దేవుడు యెహోషువకు ఇలా సెలవిచ్చాడు, "వారికిచ్చెదనని నేను వారి పితరులతో ప్రమాణము చేసిన యీ దేశమును నిశ్చయముగా నీవు ఈ ప్రజల స్వాధీనము చేసెదవు." ఈ వాక్యభాగము దేవుడు ఇశ్రాయేలుతో చేసిన నిబంధనను రెండు విధములలో ఉల్లేఖిస్తుంది. మొదటిగా, ఇశ్రాయేలు దేశము కనానును ఊరకనే పొందుకొనుట కాదుగాని, దానిని "స్వాధీనము చేసుకోవలసియున్నది" — హెబ్రీ క్రియా పదమైన *నచల్* (*נָחַל*) నుండి. ద్వితీయోపదేశకాండములో కనీసం ముప్పై సార్లు, మరియు యెహోషువ గ్రంథములో నలభై కంటే ఎక్కువ సార్లు కనాను దేశము ఇశ్రాయేలు యొక్క నిలిచియుండు "స్వాస్థ్యము"గా వర్ణించబడింది. మరియు రెండవదిగా, వారికి ఆ దేశమును ఇచ్చుదునని దేవుడు "వారి పితరులతో ప్రమాణము" చేశాడని ఇదే వచనములో మనము చదువుతాము. ఇది ఆదికాండము 15లో కనానును అతని వారసులకు ఇస్తానని దేవుడు అబ్రాహాముతో — లేక ఆ దినములయందు "అబ్రాము"తో — చేసిన నిబంధనను ప్రస్తావిస్తుంది. దైవిక నిబంధన ద్వారా కనాను కేవలం యెహోషువ దినములలో నివసించిన ఇశ్రాయేలుకు మాత్రమేగాక, మన గ్రంథము యొక్క వాస్తవిక ఇశ్రాయేలీయ శ్రోతలకు కూడా చెందినది అని ఇశ్రాయేలు పితరులతో దేవుడు చేసిన నిబంధన తెలియజేస్తుంది. మరియు ఈ కారణం చేత, దేవుడు యెహోషువకు వాగ్దానము చేసిన ప్రకారము, వారి దినములలో కూడా వారు నిబ్బరము కలిగి ధైర్యముగా ముందుకు సాగగలిగారు.

## మోషే ధర్మశాస్త్రము యొక్క ప్రామాణికత

మూడవదిగా, యుద్ధములో జయమును పొందుటకు మరియు వాగ్దాన దేశమును కలిగియుండుటకు ఇశ్రాయేలులోని ప్రతి తరమువారు మోషే ధర్మశాస్త్రము యొక్క ప్రామాణికతను పాటించవలసియుండెను అని రచయిత స్పష్టము చేశాడు. ఆరంభ సన్నివేశములోని 7, 8 వచనములలో దేవుడు యెహోషువను ఇలా ఆజ్ఞాపించాడు: "... నా సేవకుడైన మోషే నీకు ఆజ్ఞాపించిన ధర్మశాస్త్రమంతటి చొప్పున చేయవలెను... నీవు జాగ్రత్తపడునట్లు... దానిని ధ్యానించినయెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు." యెహోషువ భూమిని స్వాధీనపరచుకొనుటను గూర్చిన వృత్తాంతము మరలా మరలా ఉదహరించునట్లు, వారు ఎదుర్కొనిన సంఘర్షణలను గూర్చి మన గ్రంథము యొక్క వాస్తవిక శ్రోతలు ఒక ముఖ్యమైన దృక్కోణమును గ్రహించవలసియుండెను: మోషే

ధర్మశాస్త్రమునకు విధేయులగుట విజయమునకు కారణమవుతుంది; అవిధేయత ఓటమికి కారణమవుతుంది.

## దేవుని అసాధారణమైన శక్తి

నాల్గవ స్థానములో, దేవుని యొక్క అసాధారణమైన శక్తి కనానును స్వాధీనపరచుకొనుటను సాధ్యపరచింది అని విజయము కొరకు యెహోషువ చేసిన సన్నాహములు సూచిస్తాయి. 5వ వచనములో దేవుడు యెహోషువతో ఇలా చెప్పినప్పుడు దేవుని ఆజ్ఞల యొక్క ఆరంభ సన్నివేశము ఈ దృష్టికోణమును ఉద్ఘాటిస్తుంది: "నేను...నీకును తోడైయుందును." మరియు 9వ వచనములో దేవుడు యెహోషువతో ఇలా చెప్పినప్పుడు కూడా ఈ అంశము పునరావృతమవుతుంది, "నీవు నడచు మార్గమంతటిలో నీ దేవుడైన యెహోవా నీకు తోడైయుండును." 2 దిన. 10:17 సూచించునట్లు, యుద్ధ కాలములో దేవుడు ప్రజల"తో" ఉన్నాడు అని చెప్పబడుట, దేవుడు తన అసాధారణమైన శక్తితో *వారితో కలసి* మరియు *వారి కొరకు* పోరాడతాడు అను అర్థమునిస్తుంది. ఇదే విధంగా, యెహోషువ 1:17లో ఇశ్రాయేలు విధేయత చూపిన సన్నివేశములో, ఇశ్రాయేలు గోత్రములు యెహోషువతో ఇలా చెబుతూ ఉత్సాహముగా స్పందించారు, "నీ దేవుడైన యెహోవా మోషేకు తోడైయుండినట్లు నీకును తోడైయుండును గాక!" ఫలితంగా, ఇశ్రాయేలు స్వాధీనము చేసుకొనుట ఒక మానవ మాత్రుని కార్యము కాదు. ఇశ్రాయేలులోని ఏ తరమువారు కూడా తమ సొంత శక్తితో యుద్ధమునకు వెళ్లవలసియుండరాదు. దేవుడు ఇశ్రాయేలుతో కలసి మరియు ఇశ్రాయేలు కొరకు యుద్ధము చేస్తేనే వారికి జయము కలుగుతుంది అని వారు నిరీక్షించవచ్చు.

> యెహోషువ 1:5లో, వారు దేశమును స్వాధీనపరచుకొనుటకు వెళ్లినప్పుడు ఆయన ఇశ్రాయేలుతో ఉంటానని దేవుడు యెహోషువకు వాగ్దానము చేశాడు. అవును, దేవుని సన్నిధి ఏ విధముగా లేక ఏ రూపములో ఉన్నా అర్థవంతముగానే ఉంటుంది; దేవుడు మీతో కూడా ఉండుట ఎల్లప్పుడూ మంచి విషయమే. అయితే ఇది పరిశుద్ధమైన యుద్ధము మరియు దైవిక యుద్ధవీరుని గూర్చిన భాష అయ్యున్నది కాబట్టి, అక్కడ మరిన్ని కార్యములు జరుగుచున్నాయి. నిర్గమకాండము 3 మరియు నిర్గమకాండము 6 "యెహోవా" అను పేరును "సైన్యములకు అధిపతియగు యెహోవా" అను మాటకు సంకేతలిపిగా వాడతాయని అర్థము చేసుకొను పాత నిబంధన పండితులలో నేను ఒకడిని. కాబట్టి, దేవునికి పాత నిబంధన నామమైన యెహోవా అను ఈ పేరే, తన ప్రజల కొరకు పోరాడు దేవుని యొక్క స్వభావమును తెలియజేస్తుంది. కాబట్టి, నా ఆలోచన ప్రకారం, "ఇమ్మానుయేలు" అదే భావనను కలిగియున్నది, అనగా కేవలం వారికి సహాయము చేయుట కొరకు లేక వారిని ప్రోత్సహించుట కొరకు మాత్రమే దేవుడు లేడుగాని, పరలోక సైన్యములను నడిపించు దేవునిగా దేవుడు వారితో ఉన్నాడు, కాబట్టి యెహోషువ మరియు ఇశ్రాయేలు దేవుని వెంబడించవలసియుండెను అంతే, మరియు ఆయన వారి కొరకు పోరాడతాడు, మరియు ఇది యెహోషువ గ్రంథమంతటిలో ఒక ప్రాముఖ్యమైన అంశమైయున్నది. కాబట్టి, క్లుప్తంగా, ఇది

**దేవుడు వారితో ఉంటాడు అను వాగ్దానము మాత్రమేకాదుగాని, దేవుడు వారి కొరకు పోరాడతాడు అను వాగ్దానమైయున్నది.**

— రెవ. మైఖేల్ జే. గ్లోడో

### ఇశ్రాయేలువారందరు

ఐదవదిగా, ఇశ్రాయేలువారందరి పాలుపంపుల యొక్క ప్రాముఖ్యతను యెహోషువ గ్రంథము యొక్క ఆరంభ అధ్యాయము పరిచయం చేస్తుంది. మనము ఇంతకు ముందు ప్రస్తావించినట్లు, 14వ వచనములోని యెహోషువ ఆజ్ఞలు సూటిగా యొర్దానుకు అవతల ఉన్న గోత్రములను ఉద్దేశిస్తూ “పరాక్రమవంతులును శూరులునైన మీరందరు...నది దాటి[పోవుదురు]” అని వారికి తెలియజేసాయి. మరియు స్వాధీనపరచుకొనుటలో ఇశ్రాయేలువారందరి యొక్క పాలుపంపులు ఇశ్రాయేలు యొక్క విధేయతలో మరొకసారి ప్రత్యక్షమవుతాయి. 18వ వచనములో, ఇశ్రాయేలీయులు యెహోషువకు ఇలా జవాబిచ్చారు, “నీ మీద తిరుగబడి నీవు వారికి ఆజ్ఞాపించు ప్రతి విషయములో నీ మాట వినని వారందరు మరణశిక్ష నొందుదురు.” మనము చూడబోవుచున్నట్లు, ఈ గ్రంథమంతటిలో, వారు తమ దినములలో ఎదుర్కొనిన సమస్యల మధ్య సంపూర్ణ విజయమును సాధించాలని వారు నిరీక్షించినట్లయితే, ఇశ్రాయేలు అంతా ఒకే ప్రజగా నిలిచియుండాలి అను నియమమును రచయిత తన వాస్తవిక శ్రోతలకు అందించాడు.

విజయము కొరకు ఇశ్రాయేలు చేసిన సన్నాహములను ఆదర్శవంతమైన రీతిలో తెలియజేస్తూ యెహోషువ దినములలో జరిగిన విజయవంతమైన స్వాధీనమును పరిచయం చేసిన తరువాత, రెండు పట్టణములు, అనగా యెరికో మరియు హాయి పట్టణముల మీద ఇశ్రాయేలు పొందిన ఆరంభ విజయములను మన గ్రంథ రచయిత చర్చిస్తున్నాడు.

## రెండు పట్టణముల మీద విజయములు

ఈ సమయమందు, మన గ్రంథము యెహోషువ కనానును స్వాధీనపరచుకొనుటలోని మొదటి దశను వర్ణిస్తుంది. యెహోషువ ఇశ్రాయేలు యొక్క పన్నెండు గోత్రములను యొర్దాను నది దాటించాడు మరియు వారు గిల్గాలులో బసచేశారు. గిల్గాలు నుండి యెహోషువ ఇశ్రాయేలును యెరికో పట్టణమునకు నడిపించాడు. యెరికోను జయించిన తరువాత, వారు హాయి పట్టణము మీదికి దండెత్తారు. హాయి పట్టణమును జయించిన తరువాత, ఇశ్రాయేలు గోత్రములు వాగ్దాన దేశము యొక్క నడిబొడ్డుకు, అనగా గెరిజీము పర్వతము మరియు ఏబాలు పర్వతమునకు చేరుకున్నారు, మరియు అక్కడ దేవునితో నిబంధనను నూతనపరచుకొనుట ద్వారా ఆరంభ విజయములను వేడుకగా జరుపుకున్నారు.

రెండు పట్టణముల మీద ఇశ్రాయేలు సాధించిన విజయములను గూర్చిన ఈ నివేదికను మనము రెండు దశలలో చూద్దాము. మొదటిగా, దాని నిర్మాణము మరియు విషయములను తెలియజేసి,

తరువాత దాని యొక్క వాస్తవిక అర్థమును క్రోడీకరిద్దాము. నిర్మాణము మరియు విషయములతో ఆరంభిద్దాము.

## నిర్మాణము మరియు విషయములు

మొత్తం మీద, యెరికో మరియు హాయి పట్టణములతో చేసిన సుపరిచితమైన యుద్ధములు భిన్నమైన పాఠములను నేర్పుతాయి. మరియు ఈ పాఠం మన రచయితకు ఎంత ప్రాముఖ్యమైనదిగా ఉండినది అంటే, దీని కొరకే అతడు గ్రంథములోని పావు భాగమును వెచ్చించాడు. మనము చూడబోవుచున్నట్లు, రెండు పట్టణముల మీద విజయము సాధించునట్లు యెహోషువ ఇశ్రాయేలును నడిపించాడు, కాని విజయము కొరకు మార్గములు మాత్రం చాలా భిన్నమైనవిగా ఉన్నాయి. యెరికో పట్టణము మీద యుద్ధములోని ప్రతి భాగము ఆదర్శవంతముగా ఉన్నది మరియు దేవునిచే అద్భుతముగా దీవించబడినది. అయితే హాయి పట్టణము మీద విజయము ఇశ్రాయేలు దేవునిపై చూపిన తీవ్రమైన అవిధేయతను ఒప్పుకొని పశ్చాత్తాపపడినప్పుడే సాధ్యమైయ్యింది.

### యెరికో పట్టణము

2-8 అధ్యాయములలో రెండు పట్టణముల మీద ఇశ్రాయేలు సాధించిన విజయములను గూర్చిన కథనము, మూడు భాగములుగా విభాగించబడుతుంది: 2:1-6:27లో యెరికో పట్టణము, 7:1-8:29లో హాయి పట్టణము, మరియు 8:30-35లో ముగింపు నిబంధనా నూతనీకరణ. ముందుగా యెరికో మీద ఇశ్రాయేలు సాధించిన విజయమును గూర్చిన వృత్తాంతమును చూద్దాము.

యెహోషువ పంపిన వేగులవారు & రాహాబు. యెరికోను గూర్చిన వృత్తాంతములో నాలుగు ప్రధానమైన ఉపాఖ్యానములు ఉన్నాయి. యెహో. 2:1-24లో యెహోషువ పంపిన వేగులవారు మరియు రాహాబును గూర్చిన వృత్తాంతముతో ఆరంభమవుతుంది. ఈ ఉపాఖ్యానములో పట్టణమును పరిశీలించుటకు యెహోషువ వేగులవారిని పంపాడు. వారు అక్కడ రాహాబును కలుసుకున్నారు, మరియు ఆమె ఇశ్రాయేలు దేవుని వైపుకు తిరిగి, వేగులవారిని కాపాడి, భద్రతను గూర్చి ఒక పవిత్రమైన వాగ్దానమును పొందుకుంది. తరువాత దేవుడు ఇశ్రాయేలుకు జయమును అనుగ్రహిస్తాడు అను నిశ్చయతతో వేగులవారు యెహోషువ యొద్దకు తిరిగివెళ్లారు.

ఈ ఆరంభమునకు సమతుల్యముగా, నాల్గవ మరియు చివరి ఉపాఖ్యానము యెరికోను గూర్చిన వృత్తాంతమును ముగిస్తుంది. 6:22-27లో, కథనము యెహోషువ పంపిన వేగులవారు మరియు రాహాబును గూర్చి మరలా చర్చిస్తుంది. ఈ ఉపాఖ్యానములో, రాహాబుతో చేసిన భద్రతను గూర్చిన ఒడంబడికను గౌరవించమని యెహోషువ వేగులవారికి ఆదేశించినప్పుడు, ఆమె మరియు ఆమె కుటుంబము ఇశ్రాయేలులోనికి దత్తతు తీసుకోబడింది. రాహాబు మరియు వేగులవారితో ఆరంభించుట మరియు ముగించుట ద్వారా, 2-6 అధ్యాయములలో జరిగిన ప్రతిదానిని మన రచయిత యెరికో కొరకు చేయబడిన యుద్ధముగా కనుపరచాడు.

ఇప్పుడు, ఆమె విధేయతలో వ్యక్తపరచబడి, ఆమెను దేవుని తీర్పు నుండి విడిపించిన రాహాబు యొక్క విశ్వాసమును మనము వేడుకగా జరుపుకోవాలని హెబ్రీ. 11:31 మరియు యాకోబు 2:25 మనకు జ్ఞాపకము చేస్తాయి. అయితే, ఈ ఉపాఖ్యానమును మనము దాని యొక్క విస్తృతమైన

నేపథ్యములో చూసినప్పుడు, మన రచయిత తన వాస్తవిక శ్రోతల కొరకు ఇతర విషయములను కూడా ఉద్ఘాటించాడు అను విషయమును మనము చూడగలుగుతాము.

అద్భుతమైన రీతిలో యొర్దానును దాటుట. ఈ గ్రంథము యొక్క మూలలలో ఆశ్చర్యకరమైన మరియు అద్భుతమైన సన్నివేశములను గూర్చిన రెండు ఉపాఖ్యానములు కనిపిస్తాయి. ఒక వైపున, 3:1-5:12లో ఇశ్రాయేలు అద్భుతమైన రీతిలో యొర్దాను నదిని దాటుట మనము చూస్తాము. ఈ అధ్యాయములు తూర్పు తీరమున ఇశ్రాయేలు యొక్క ఆచారపరమైన ఏర్పాట్లతో ఆరంభమవుతాయి, మరియు దేవుని పట్ల, దేవుని సమ్మతి పట్ల వారు కలిగియున్న భక్తిని ఎత్తి చూపుతాయి. తరువాత, నిబంధనా మందసమును మోసుకొనిపోవుచున్న యాజకులు, నదిలోనికి అడుగుపెట్టగా, యొర్దాను రెండుపాయలవుతుంది. సగం దూరము ప్రయాణం చేసిన తరువాత, ప్రజలు దాటిపోవుచుండగా యాజకుల ప్రక్కన పన్నెండు మంది పురుషులు పన్నెండు రాళ్లను పెట్టారు. వారు దాటిపోయిన తరువాత, వారు రాళ్లను పశ్చిమ తీరమునకు చేర్చారు, నది మరలా కలిసిపోయింది, మరియు గిల్గాలులో జ్ఞాపికగా ఆ పన్నెండు రాళ్లను నిలువబెట్టుట జరిగింది.

ఈ ఉపాఖ్యానము యొక్క ఆచారరూపమైన ఆరంభములకు సమతుల్యముగా, తరువాత యెహోషువ ఇశ్రాయేలీయులందరికీ సున్నతి చేయించి పరిశుద్ధపరచిన విషయమును మన రచయిత నివేదిస్తున్నాడు. తరువాత నాలుగు రోజులకు, ఇశ్రాయేలీయులు పస్కా పండుగను ఆచరించి మొదటి సారిగా మన్నాకు బదులుగా కనానులోని పంటను తిన్నారు.

యెరికో అద్భుతమైన రీతిలో పతనమగుట. ఇది మనలను మూడవ ఉపాఖ్యానములోనికి నడిపిస్తుంది: 5:13-6:21లో యెరికో అద్భుతమైన రీతిలో పతనమగుట. ఈ యుద్ధమును పరిచయం చేయుటకు, యెహోషువ సాధించబోవుచున్న అసాధారణమైన విజయమును వివరించు ఒక మర్మాత్మకమైన చిత్రము ద్వారా మన రచయిత ఆరంభించాడు. యెహోషువ యెరికోకు సమీపించుచుండగా, అతడు ఒక దేవదూత స్వరూపమును చూశాడు, మరియు 5:13లో దానిని ఒక కీలకమైన ప్రశ్న అడిగాడు: "నీవు మా పక్షముగా నున్నవాడవా, మా విరోధులపక్షముగా నున్నవాడవా? 14వ వచనములో దేవదూత ఇలా జవాబిచ్చింది, "కాదు, యెహోవా సేనాధిపతిగా నేను వచ్చియున్నాను." యెహోషువ తనను తాను నమ్రపరచుకొనినప్పుడు, అతడు పరిశుద్ధ స్థలములో నిలిచియున్నాడు కాబట్టి తన పాదరక్షలను విడువమని దేవదూత యెహోషువకు ఆజ్ఞ ఇచ్చింది. మరియు ఈ కార్యము ద్వారా, పరలోక సైన్యము యొక్క మద్దతు అతనికి ఉంటుంది అని దేవదూత నిశ్చయతనిచ్చింది.

ఈ చిత్రము తరువాత, యెరికో మీద దాడి చేయమని దేవుడు హెచ్చరికలను ఇచ్చాడు — ఈ దాడి సంపూర్ణముగా పరలోక సైన్యము యొక్క మద్దతు మీద ఆధారపడియున్నది. ఇశ్రాయేలీయులు ఆరు రోజుల పాటు రోజుకు ఒకసారి పట్టణము చుట్టు తిరగాలి, మరియు యాజకులు నిబంధనా మందసమును మోయుచు వారి ముందు నడవాలి. ఏడవ దినమున, వారు పట్టణము చుట్టూ ఏడు మార్లు తిరగవలసియుండెను. యాజకులు తమ బూరలను ఊది, యుద్ధము కొరకు పరలోక సైన్యములను ఆహ్వానించవలసియుండెను. మరియు పట్టణము యొక్క ప్రకారములు ఆశ్చర్యకరమైన రీతిలో పతనమైన తరువాత మాత్రమే ప్రజలు కేకలు వేయుచు లోనికి ప్రవేశించవలసియుండెను. ఇశ్రాయేలు దేవుడిచ్చిన ఆదేశములన్నిటికి విధేయత చూపింది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యెహోషువ భూమిని స్వాధీనపరచుకొను ప్రక్రియలో మరలా మరలా ప్రత్యక్షమైయ్యే ఈ వృత్తాంతములోని ఒక లక్షణమును ప్రస్తావించుట చాలా ప్రాముఖ్యమైయున్నది. 6:17 ప్రకారం, "ఈ పట్టణమును దీనిలో నున్నది యావత్తును యెహోవా వలన శపింపబడెను" అని యెహోషువ ఆజ్ఞాపించాడు. ఇక్కడ "వలన" అను పదము హెబ్రీ క్రియా పదమైన చరమ్ (חָרַם) ను అనువదిస్తుంది. ఇంతకు ముందు పాఠంలో మనము ప్రస్తావించినట్లు, ఈ పదము, మరియు దీనికి అనుసంధానమైన నామవాచకమైన *చెరమ్* (*חֵרֶם*) తో సహా, ఆరాధనా కార్యమునకు సంబంధించిన అర్థములను ఇస్తుంది. యుద్ధ నేపథ్యమునకు వెలుపల, లేవీయకాండము 27:28 వంటి చోట్ల, ప్రజలు, జంతువులు, లేక భూమిని శాశ్వతముగా ఆరాధన కొరకు సమర్పించుకొనిన సందర్భములలో ఇదే పదజాలము ఉపయోగించబడింది. అయితే యెహోషువ గ్రంథములో వలె, యుద్ధ నేపథ్యములో ఇది జంతువులను మరియు ప్రజలను చంపి ఎన్నుకొనబడిన ప్రశస్తమైన ఆభరణములను మందిరములో ప్రతిష్టించుటను సూచిస్తుంది.

ఇవి ఆరాధనా క్రియలుగా ఎలా ఉన్నాయో అర్థము చేసుకొనుటకు, సాధారణమైన సైన్యములు — ఇశ్రాయేలు సైన్యములతో సహా — యుద్ధములో తాము సంపాదించిన కొల్లసొమ్ముతోను, బానిసలతోను తమను తాము ధనవంతులుగా చేసుకునేవారు అను విషయమును మనము గుర్తుంచుకోవాలి. అయితే ద్వితీ. 20:16 వంటి వాక్యభాగములలో, రాహాబు వంటి కొన్ని అరుదైన మినహాయింపులుగాక, కనానులోని నివాసులందరిని ఆరాధనా ప్రక్రియలో భాగముగా తనకు అంకితం చేయాలని దేవుడు ఆజ్ఞాపించాడు. ఇలా చేయుట ద్వారా, విజయము వాస్తవానికి దేవుని విజయము అని ఇశ్రాయేలు కృతజ్ఞతపూర్వకముగా గుర్తించింది.

## హాయి పట్టణము

యెరికోలో విజయముల తరువాత, మన రచయిత 7:1-8:29లో హాయి పట్టణము మీద ఇశ్రాయేలు సాధించిన విజయము వైపుకు తిరిగాడు.

ఇశ్రాయేలు యొక్క ఓటమి. హాయిని గూర్చిన ఉపాఖ్యానము మూడు దశలలో విప్పబడుతుంది. మొదటిగా, 7:1-5లో హాయి పట్టణము యొద్ద ఇశ్రాయేలు పొందిన ఓటమిని గూర్చి ఒక క్లుప్త వర్ణన ఉన్నది. ఈ వృత్తాంతములో, హాయి మీద సులభంగా గెలవవచ్చు అని వేగులవారు యెహోషువకు తప్పుడు సలహాను ఇచ్చారు. కాబట్టి, అతడు తన సైన్యములో కొంతమందిని మాత్రమే యుద్ధమునకు పంపాడు. అలాగే ఆకాను అను వ్యక్తి యెరికో పట్టణము కొల్లసొమ్ములోని కొంత భాగమును యెహోవాకు అంకితము చేయకుండా రహస్యముగా దాచుకున్నాడు. కాబట్టి, దేవుని తీర్పుగా, హాయి వద్ద ముప్పై ఆరుగురు ఇశ్రాయేలీయులు మరణించారు మరియు మిగిలినవారు చిత్తుగా ఓడించబడ్డారు.

ఇశ్రాయేలు పశ్చాత్తాపపడుట. 7:6-26లోని రెండవ దశలో, ఇశ్రాయేలు పశ్చాత్తాపపడుటను గూర్చి మనము చదువుతాము. యెహోషువ దేవుని ఎదుట విలపించాడు, మరియు దేవుడు ఇశ్రాయేలు ఓటమికి కారణమును బయలుపరచాడు. 7:11 ప్రకారం, ఆకాను యొక్క పాపము ఎంత ఘోరమైనది అంటే దేవుడు ఇలా ఆజ్ఞాపించాడు, "నేను ఇశ్రాయేలుతో చేసిన నిబంధనను వారు మీరియున్నారు." ఆకానును కనుగొనమని దేవుడు సూచనలిచ్చాడు. మరియు ఆకాను పాపమును ఒప్పుకొనిన తరువాత, దేవుడు ఆజ్ఞాపించినట్లే, అతడు, అతని కుటుంబము, అతడు కలిగియున్నదంతయు "నాశనము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

చేయబడెను." కనానీయుల కొరకు ఆజ్ఞాపించబడిన అదే నాశనము వారు చేసిన ఘోరమైన పాపము కారణంగా ఇశ్రాయేలు కుటుంబమునకు కూడా ఇవ్వబడినది.

> ఆకాను చేసిన పాపము చాలా హానికరమైనదిగా ఉన్నది, ఎందుకంటే ఇశ్రాయేలు ప్రజలు యెరికోను ఓడించి, యెరికోను స్వాధీనము చేసుకొనిన తరువాత యెహోవా వలన సమస్తమును నాశనము చేయమని దేవుడు వారికి ఆజ్ఞాపించాడు... కాబట్టి, అతడు ఏమి చేశాడంటే, తనది కానిది మాత్రమే తీసుకొనుటగాక, దేవునికి చెందినదానిని తీసుకున్నాడు, మరియు అతడు చేసిన ఈ పని చాలా ఘోరమైనది. ఇప్పుడు, దేవుడు ఇశ్రాయేలుతో చేయు నిబంధన ఒక వ్యక్తిగతమైన నిబంధన కాదు కాబట్టి కూడా ఇది చాలా విషాదకరమైన పనియైయున్నది... మనము చాలాసార్లు మన ఆలోచనలలో వ్యక్తిగతవాదులముగా ఉంటాము. మనమంతా ఒకరి కొరకు ఒకరము బాధ్యులము అను విషయమును అర్థము చేసుకొనుట మనకు చాలా కష్టమవుతుంది. అయితే ఆకాను పాపము చేసినప్పుడు, అది కేవలం అతడు చేసిన పాపము మాత్రమే కాదుగాని, అతడు విశ్వాస సమాజములో భాగముగా ఉన్నాడు కాబట్టి ఆ పాపము దేశమంతటి మీద ప్రభావము చూపింది. మరియు మనమంతా ఒకరితో ఒకరము ముడిపడియున్నాము కాబట్టి, ఒక వ్యక్తి చేయు పని శరీరమంతటి మీద ప్రభావము చూపుతుంది కాబట్టి, ఇది కేవలం పాత నిబంధన విషయము మాత్రమే కాదుగాని, క్రొత్త నిబంధనకు సంబంధించిన విషయము కూడా అయ్యున్నదని నేననుకొనుచున్నాను. ఆకాను విషయములోను మరియు అతడు చేసిన పాపము విషయములోను ఇదే జరిగింది.
>
> — డా. టి. జే. బెట్స్

ఇశ్రాయేలు జయమును పొందుట. 8:1-29లో ఉన్న మూడవ దశ, ఇశ్రాయేలు పశ్చాత్తాపపడుట వలన కలిగిన పరిమాణాలను చూపుతుంది: హాయి పట్టణము మీద ఇశ్రాయేలు జయమును పొందుతుంది. మనము ఒకే విధమైన పద్ధతిని చూస్తాము. దాగియుండి ఆకస్మిక దాడి చేయమని దేవుడు యెహోషువను హెచ్చరించాడు. యెహోషువ ఆ విధంగానే ప్రజలను ఆజ్ఞాపించాడు. ప్రజలు విధేయులైయ్యారు. మరియు యుద్ధము కొనసాగినప్పుడు, దేవుడు తన అసాధారణమైన పాలుపంపుల ద్వారా ఇశ్రాయేలుకు విజయమును అనుగ్రహించాడు.

## నిబంధనా నూతనీకరణ

యెరికో మరియు హాయి పట్టణములలో సాధించిన విజయముల తరువాత, రెండు పట్టణముల మీద ఇశ్రాయేలు సాధించిన విజయములను గూర్చిన కథనము 8:30-35లో నిబంధనా నూతనీకరణతో ముగుస్తుంది. ద్వితీ. 11:29లో మోషే ఇచ్చిన ఆజ్ఞకు విధేయత చూపుతూ, వాగ్దాన దేశము యొక్క నడిబొడ్డున ఉన్న, ఏబాలు పర్వతమునకు మరియు గెరిజీము పర్వతమునకు ప్రయాణిస్తూ స్వాధీనపరచుకొను ప్రక్రియలోని మొదటి భాగమును పూర్తి చేసుకున్న సందర్భములో ఇశ్రాయేలు వేడుక



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

చేసుకుంది. మోషే ధర్మశాస్త్రము అంతా చదవబడింది, మరియు దేవుని నిబంధనకు విధేయత చూపుతామని దేశమంతా తమ సమర్పణను నూతనపరచుకున్నది.

రెండు పట్టణముల మీద ఇశ్రాయేలు సాధించిన విజయములను గూర్చిన నిర్మాణమును మరియు విషయములను మనస్సులో ఉంచుకొని, ఈ అధ్యాయముల యొక్క వాస్తవిక అర్థమును గూర్చి మాట్లాడు స్థితిలో మనము ఇప్పుడు ఉన్నాము.

## వాస్తవిక అర్థము

వాస్తవిక శ్రోతలు యెహోషువ ఎదుర్కొనిన పరిస్థితుల కంటే భిన్నమైన పరిస్థితులను ఎదుర్కొనినప్పటికీ, యెహోషువ గ్రంథము యొక్క రచయిత యెరికోను ఆదర్శముగా ఎత్తిచూపి, వారి దినములలో వారికి తగిన విధానములలో దానిని అనుకరించునట్లు వారిని పురికొల్పాడు. దేవుని ఆజ్ఞలను ఉల్లంఘించుట వలన వారు యుద్ధములో విఫలమైనప్పుడు ఏమి చెయ్యాలో తెలుపుటకుగాను అతడు హాయిని ఉదాహరణగా ఉపయోగించాడు. మరియు నిబంధనా నూతనీకరణ కొరకు చేయబడిన ఘనమైన వేడుక, యుద్ధములో వారు విజయములను సాధించినప్పుడు దేవుని నిబంధన పట్ల తమ సమర్పణలను నూతనపరచుకొనునట్లు వాస్తవిక శ్రోతలను యుద్ధములో దేవుడు చూపిన కనికరము కదిలించాలని నిర్ధారించింది.

### దైవిక అధికారము

ఈ మార్గములలో తన శ్రోతలను ప్రభావితము చేయుటకు మన రచయిత, మరొకసారి, రెండు పట్టణముల మీద ఇశ్రాయేలు సాధించిన విజయములను గూర్చిన వృత్తాంతములోని ఐదు ప్రధానమైన అంశములను ఎత్తిచూపాడు. మొదటి స్థానములో, ఈ సన్నివేశముల వెనుక ఉన్న దైవిక అధికారమును అతడు ఉద్ఘాటించాడు. యొర్దానును దాటిన కథనములో, 3:7లో మనము ఈ మాటలను చదువుతాము: "అప్పుడు యెహోవా యెహోషువతో ఇట్లనెను." ఇంతకు ముందు వలెనే, ఈ మాట యెహోషువ ప్రజలకు ఆజ్ఞాపించిన ప్రతి విషయము మీద దేవుని అధికారమును స్థాపిస్తుంది. మరియు 6:2లో, యెరికో అద్భుతముగా పతనమైన సందర్భములో కూడా మనము ఈ మాటను చూస్తాము, "అప్పుడు యెహోవా యెహోషువతో ఇట్లనెను."

దైవిక అధికారమును ఉద్ఘాటించుటకు, యెహోషువ మోషే యొక్క వారసుడైయున్నాడు అని కూడా మన రచయిత తెలిపాడు. 4:14లో, ఆశ్చర్యకరమైన రీతిలో యొర్దానును దాటిన సందర్భములో, ఇశ్రాయేలు "మోషేను గౌరవపరచినట్లు" యెహోషువను కూడా గౌరవపరచింది. 4:24లో, "యెహోవా తానే ... ఎర్రసముద్రమును ఎండజేసినట్లు ... యొర్దాను నీళ్లను ఎండచేసెను" అని మనము చదువుతాము. మరియు యెరికో ఆశ్చర్యకరమైన రీతిలో పతనమైన సందర్భములో, నిర్గమ. 3:5లో దేవుడు మోషేకు ఆజ్ఞ ఇచ్చిన విధముగానే, 5:15లో, దేవదూత యెహోషువకు ఇలా ఆజ్ఞాపించింది, "నీవు నిలిచియున్న యీ స్థలము పరిశుద్ధమైనది, నీ పాదరక్షలను తీసివేయుము."

ఇప్పుడు, హాయి పట్టణమును గూర్చిన వృత్తాంతములో, ఇశ్రాయేలు ఆరంభములో దేవునిని నమ్మకముగా సేవించుటలో విఫలమైయ్యింది. అయితే ఇశ్రాయేలు పశ్చాత్తాపపడిన తరువాత, 7:10లో మరలా, "యెహోవా యెహోషువతో ఇట్లనెను" అని మనము చదువుతాము. "యెహోవా యెహోషువతో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఇట్లనెను" అను మాట 8:1, 18లో ఇశ్రాయేలు హాయి పట్టణము మీద విజయము పొందిన సందర్భములో కూడా కనబడుతుంది. మరొకసారి, ఈ సన్నివేశములు తన శ్రోతలను నడిపించుటకు ఇవ్వబడినవని మన రచయిత ఉద్ఘాటించాడు, ఎందుకంటే వారు స్వయంగా దేవుని ద్వారా మరియు మోషే వారసుడైన యెహోషువ ద్వారా నడిపించబడ్డారు.

## దేవుని నిబంధన

రెండవ స్థానములో, రెండు పట్టణముల మీద ఇశ్రాయేలు సాధించిన విజయములను గూర్చిన కథనము కూడా దేవుని నిబంధన ఇశ్రాయేలు యొక్క మాతృభూమిగా కనానును స్థిరపరచింది అని పునరుద్ఘాటిస్తుంది. యొర్దాను నది దాటిన తరువాత ఆచార సంబంధమైన వేడుకలో, 5:6లో, "యెహోవా మనకు ఏ దేశమును ఇచ్చెదనని వారి పితరులతో ప్రమాణము చేసెనో" అని కనాను సంబోధించబడింది. ఇదే విధానములో, 2:9లో ఉన్న యెహోషువ పంపిన వేగులవారిని గూర్చిన కథనములో, "యెహోవా ఈ దేశమును మీకిచ్చుచున్నా[డు]" అని రాహాబు ఒప్పుకుంది. 2:24లో వేగులవారు యెహోషువ యొద్దకు నిశ్చయతతో తిరిగివచ్చి, "ఆ దేశమంతయు యెహోవా మన చేతికి అప్పగించుచున్నాడు" అని తెలిపారు. ఇదే విధముగా, 6:16లో, యెరికో పతనమైనప్పుడు, యెహోషువ ఇశ్రాయేలు సైన్యమునకు ఇలా ఆజ్ఞాపించాడు, "కేకలువేయుడి, యెహోవా ఈ పట్టణమును మీకు అప్పగించుచున్నాడు." దేవుని నిబంధనను గూర్చిన ఈ ప్రస్తావనలు, వారు ఎదుర్కొనుచున్న పరిస్థితుల మధ్య కూడా వాగ్దాన దేశము మీద వాస్తవిక శ్రోతలకు ఉన్న దైవికమైన హక్కును నిశ్చయపరచుటకు రూపొందించబడినవి.

## మోషే ధర్మశాస్త్రము యొక్క ప్రామాణికత

మూడవదిగా, యుద్ధములో జయమును సాధించుటకు ఇశ్రాయేలు మోషే ధర్మశాస్త్రము యొక్క ప్రమాణములకు విధేయత చూపవలసిన అవసరత కూడా ఉండినది అని రెండు పట్టణముల మీద ఇశ్రాయేలు యొక్క విజయములు ఎత్తి చూపాయి. "మోషే ఆజ్ఞాపించినదంతయు" అనుసరించి యాజకులు ఇశ్రాయేలును నడిపించారు అని 4:10లో యొర్దానును దాటుటను గూర్చి ఇవ్వబడిన కథనము తెలియజేస్తుంది. మరియు "మోషే వారితో చెప్పినట్లు" గోత్రములు కూడా క్రమముగా ముందుకు సాగిరి అని యెహోషువ 4:12 నివేదిస్తుంది. 5:2లో, మోషే ధర్మశాస్త్రమును అనుసరించి యెహోషువ ఇశ్రాయేలీయులకు సున్నతి చేశాడు. 5:10లో, మోషే నియమించిన దినమున ఇశ్రాయేలు పస్కా పండుగను ఆచరించింది. ఇదే విధముగా, యెహోషువ పంపిన వేగులవారు మరియు రాహాబును గూర్చిన ముగింపు కథనములో, 6:22లో, "మీరు ఆమెతో ప్రమాణము చేసినట్లు" రాహాబుతో వ్యవహరించమని యెహోషువ వేగులవారికి ఆజ్ఞాపించాడు — ఇది మోషే ధర్మశాస్త్రము స్థాపించిన ప్రమాణము. మరియు 6:24లో, ద్వితీయోపదేశకాండములో మోషే ఆజ్ఞాపించినట్లు, ఇశ్రాయేలు "ఆ పట్టణమును (యెరికోను) దానిలోని సమస్తమును అగ్నిచేత కాల్చివేసిరి" అని రచయిత తెలియజేశాడు.

ఇదే విధముగా, మోషే ధర్మశాస్త్రమునకు అవిధేయత చూపుట హాయిలో ఎదుర్కొనిన పరాజయమును వివరించింది. మోషే ధర్మశాస్త్రమును ఉల్లంఘిస్తూ, "శపితమైన దాని విషయములో ఇశ్రాయేలీయులు తిరుగుబాటుచేసిరి" అని 7:1లో మనము నేర్చుకుంటాము. మరియు 7:15లో, ఆకాను "యెహోవా నిబంధనను [మీరాడు]" అని చెబుతూ యెహోషువ ఇశ్రాయేలును పశ్చాత్తాపపడమని

కోరాడు. ఆకాను పాపమునకు పరిష్కారము కలుగనంత వరకు ఇశ్రాయేలు దాని విరోధుల ఎదుట నిలువజాలదు అని చెబుతూ 7:13లో దేవుడు ఈ అవిధేయత యొక్క పరిణామమును ప్రకటించాడు. ఈ బిందువు ఎంత ప్రాముఖ్యమైనది అంటే, 22:20లో రచయిత మరలా దీనిలోనికి తిరిగివస్తున్నాడు. "ఆకాను ప్రతిష్ఠితమైన దాని విషయములో తిరుగు[బాటు చేశాడు]" కాబట్టి దేవుని ఉగ్రత ఇశ్రాయేలు దేశమంతటి మీదికి వచ్చింది అని అతడు వివరించాడు. అవును, ఇశ్రాయేలు అకాను చేసిన ఉల్లంఘనను పరిష్కరించిన వెంటనే, అపజయము జయముగా మారిపోయింది.

ఇశ్రాయేలు జయములు సాధించిన తరువాత ఇశ్రాయేలు యొక్క నిబంధనా నూతనీకరణలో ఈ దృక్పథము ఉద్ఘాటించబడినది. 8:31లో, "యెహోవా సేవకుడైన మోషే ఇశ్రాయేలీయుల కాజ్ఞాపించినట్లు" ఇశ్రాయేలు సిద్ధపడింది, మరియు "మోషే ధర్మశాస్త్ర గ్రంథములో వ్రాయబడిన ప్రకారము" బలిపీఠమును కట్టింది. 8:32లో, మోషే ధర్మశాస్త్రము యొక్క కాపీని యెహోషువ రాళ్లమీద వ్రాశాడు. మరియు 8:33 ప్రకారం, "మోషే పూర్వము ఆజ్ఞాపించినది జరుగవలెనని" వారు ప్రజలను నిలువబెట్టారు. వాస్తవిక శ్రోతల సాధించు విజయములు మరియు అపజయములు మోషే ధర్మశాస్త్రము పట్ల వారు చూపు విధేయత మరియు అవిధేయతకు ఫలములైయుంటాయి అని మోషే ధర్మశాస్త్రము మీద ఈ విశేషమైన దృష్టి కనుపరుస్తుంది.

> దేవుని ధర్మశాస్త్రమునకు, లేక మోషే ధర్మశాస్త్రమునకు విధేయులగుటను గూర్చి యెహోషువ గ్రంథమంతా ఒక బలమైన బోధను అందిస్తుంది. ఆరంభము నుండి ముగింపు వరకు, ఈ గ్రంథమంతా విధేయత కొరకు పిలుపుగా ఉన్నది, మరియు దేవునికి విధేయులగుట ద్వారా కలుగు విషయములను అది చూపుతుంది. ఇందుమూలముగానే, దీని ఆరంభము నుండే, 1:8లో మనము ఇలా చదువుతాము ... "ఈ ధర్మశాస్త్రగ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించినయెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు."
>
> — పాస్టర్ ఒర్నాన్ క్రూజ్, అనువాదము

## దేవుని అసాధారణమైన శక్తి

నాల్గవదిగా, రెండు పట్టణముల మీద ఇశ్రాయేలు సాధించిన విజయములు దేవుని యొక్క అసాధారణమైన శక్తిని కూడా ఎత్తిచూపాయి. యెరికో పతనమునకు ముందు ఉన్న అధ్యాయములలో ఈ అంశము పునరావృతమవుతుంది. యెహోషువ పంపిన వేగులవారు మరియు రాహాబును గూర్చిన మొదటి ఉపాఖ్యానములో, 2:9లో రాహాబు ఇలా గుర్తించింది, "[ఇశ్రాయేలు] వలన మాకు భయము[పుట్టెను]." మరియు 2:24లో, "మన భయముచేత ఆ దేశనివాసులందరికీ ధైర్యము చెడియున్నది" అని వేగులవారు నిర్ధారించారు. ఇశ్రాయేలు యొక్క విరోధుల గుండెలలో భయమును కలిగిస్తూ దేవుడు తరచుగా తన అసాధారణమైన శక్తిని కనుపరచాడని ద్వితీ. 11:22-25 వంటి వాక్యభాగములు సూచించుచున్నాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అంతేగాక, యొర్దానును దాటుచున్నప్పుడు, 3:7లో దేవుడు యెహోషువకు ఇలా సెలవిచ్చాడు, “నేను నీకును తోడైయుందును.” మనము ఇంతకు ముందు ప్రస్తావించినట్లు, దేవుడు ఇశ్రాయేలు కొరకు అసాధారణమైన శక్తితో పోరాడుచున్నాడని ఈ వ్యక్తీకరణము సూచించింది. 3:11లో, యెహోషువ ఇశ్రాయేలీయులకు దేవుని మాటలను చెబుతూ ఇలా సెలవిచ్చాడు, “జీవముగల దేవుడు” — మీతో లేక — “మీ మధ్య నున్నాడు.” మరియు 5:1లో, కనానీయుల గుండెలు చెదరిపోయినప్పుడు దేవుడు కార్యము చేయుటను మనము చూస్తాము.

ఇంచుమించు యెరికో పతనములోని ప్రతి కోణము ఈ అంశమును ఉదాహరిస్తుంది. 6:20లో, దేవుని అసాధారణమైన శక్తి వలన “[యెరికో] ప్రాకారము కూలిన” సందర్భములో ఇది విశేషముగా కనబడుతుంది. మరియు యెహోషువ పంపిన వేగులవారు మరియు రాహాబును గూర్చిన కథనమును మన రచయిత “యెహోవా యెహోషువకు తోడైయుండెను” అని చెబుతూ ముగించుట ఆశ్చర్యము కలిగించదు.

మనము ఊహించు విధముగానే, హాయి పట్టణములో ఇశ్రాయేలు అపజయమును ఎదుర్కొనినప్పుడు ఆరంభ దశలో అసాధారణమైన శక్తి కనిపించలేదు. భిన్నముగా, కనానీయులకు బదులుగా “[ఇశ్రాయేలీయుల] గుండెలు కరిగి నీరైపోయెను” అని 7:5లో మనము చదువుతాము. మరియు 7:12లో మారుమనస్సు పొందమని దేవుడు ఇశ్రాయేలుకు పిలుపునిచ్చినప్పుడు, దేవుడు యెహోషువతో ఇలా పలికాడు, ఆకాను యొక్క పాపమును పరిష్కరించకపోతే “నేను మీకు తోడైయుండను.” అయితే ఇశ్రాయేలీయులు ఆకానుతో వ్యవహరించిన తరువాత, హాయి మీద పొందిన విజయములో దేవుడు మరొకసారి తన అసాధారణమైన శక్తిని కనుపరచాడు. 8:18లో, “నీవు చేతపట్టుకొనిన యీటెను హాయి వైపుకు చాపుము,” అని దేవుడు యెహోషువకు ఆజ్ఞాపించాడు మరియు వారు యుద్ధములో జయమును పొందారు.

ఈ అధ్యాయములన్నిటిలో, తన వాస్తవిక శ్రోతలు తమ మానవ శక్తితో యుద్ధములను గెలువజాలరు అని చూపుటకు మన రచయిత యెహోషువ సాధించిన ఆరంభ విజయములను ప్రస్తావించాడు. దేవుని యొక్క అసాధారణమైన శక్తి ద్వారా మాత్రమే విజయము కలిగింది.

### ఇశ్రాయేలువారందరు

ఐదవదిగా, రెండు పట్టణముల మీద ఇశ్రాయేలు సాధించిన విజయములు స్వాధీనపరచుకొనుటలో ఇశ్రాయేలువారందరి పాలుపంపుల యొక్క ప్రాముఖ్యతను ఉద్ఘాటించింది. ఇశ్రాయేలు యొర్దానును దాటిన ఉపాఖ్యానములో, యెహోషువతో *ఇశ్రాయేలీయులందరు* దాటారని 3:1, 17 మనకు చెబుతాయి. 4:14లో, “యెహోవా ఇశ్రాయేలీయులందరి యెదుట యెహోషువను గొప్పచేసెను.” మరియు అవును, 4:4లోని “పన్నెండు మంది పురుషులు” మరియు 4:8, 9, 20లోని “పన్నెండు రాళ్లు” ఇశ్రాయేలు యొక్క పన్నెండు గోత్రములను సూచించాయి. అంతేగాక, 5:8 ప్రకారం, గిల్గాలులో ఇశ్రాయేలు “దేశమంతటికి” సున్నతి చేయబడింది. మరియు యెరికో పతనమైనప్పుడు, “యుద్ధసన్నద్ధులైన” ప్రజలతో కలసి యెహోషువ పట్టణము చుట్టూ తిరగాలని 6:3లో దేవుడు ఆజ్ఞాపించాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మరొకసారి, హాయి పట్టణములో ఇశ్రాయేలు ఎదుర్కొన్న ఓటమికి ఒక బలమైన వ్యత్యాసమును ఇక్కడ మనము చూస్తాము. 7:3లో, వేగులవారు యెహోషువకు ఇలా సెలవిచ్చారు “జనులందరిని వెళ్లనీయకుము.” ఇశ్రాయేలు పశ్చాత్తాపపడిన తరువాతనే 7:23లో రచయిత “ఇశ్రాయేలు ప్రజలందరి” పాలుపంపులను గూర్చి ప్రస్తావించాడు. మరియు 7:24, 25లో, ఆకానుకు ఇవ్వబడిన తీర్పులో “ఇశ్రాయేలీయులందరు” పాలుపంచుకున్నారు.

మనము ఆశించు విధముగానే, 8:33లో జరిగిన నిబంధనా నూతనీకరణలో, “ఇశ్రాయేలీయులందరు” దేవుని ఎదుట నిలువబడ్డారు. ఇశ్రాయేలు గోత్రములలోని ప్రతి తరమువారు కలసి యుద్ధము చేయుటకు సిద్ధపడియుండాలి అని నిస్సందేహముగా తెలుపుటకు రచయిత తన గ్రంథములోని ఈ భాగములో ఇశ్రాయేలీయులందరి యొక్క పాలుపంపుల మీద ఎక్కువ దృష్టిని పెట్టాడు.

ఇశ్రాయేలు విజయవంతముగా స్వాధీనము చేసుకొనుటను గూర్చిన కథనము విజయముల కొరకు సన్నాహములతో ఆరంభమై, రెండు పట్టణముల మీద ఇశ్రాయేలు సాధించిన విజయములలో కొనసాగిన విధానమును చూశాము కాబట్టి, ఇప్పుడు రెండు కూటమిల మీద ఇశ్రాయేలు సాధించిన తదుపరి విజయములను మనము చూద్దాము.

## రెండు కూటమిల మీద విజయములు

యెహోషువ గ్రంథ రచయిత వాగ్దాన దేశములో యెహోషువచేసుకొనిన ఇతర స్వాధీనములను గూర్చి అనేక విధములైన క్రమములలో ఉల్లేఖించియుండవచ్చు. అయితే యెహోషువ చేసుకొనుచుండిన స్వాధీనము రెండు పట్టణముల నుండి రెండు ప్రాంతములు, అనగా వాగ్దాన దేశములోని దక్షిణ మరియు ఉత్తర ప్రాంతములకు వ్యాపించిన విధానము మీద దృష్టిపెట్టాడు. మనము చూడబోవుచున్నట్లు, తన గ్రంథములోని ఈ భాగము తన వాస్తవిక శ్రోతల యొక్క అవసరతలకు విశేషముగా ఔచిత్యమైయున్నది, ఎందుకంటే దేవుడు ఇశ్రాయేలుకు వాగ్దానము చేసిన భూమి యొక్క సంపూర్ణ భాగమునకు యెహోషువ యొక్క స్వాధీనము వ్యాపించింది అని ఇది కనుపరచింది.

మన గ్రంథములో ఈ సమయమునకు ముందు, ఇశ్రాయేలు చేసిన స్వాధీనము వారిని యొర్దాను అవతల నుండి, యెరికోకు, హాయికి, మరియు అక్కడ నుండి ఏబాలు పర్వతమునకు మరియు గెరిజీము పర్వతమునకు నడిపించింది. అయితే ఈ భాగములో, యెహోషువకు విరోధముగా ముందుగా దక్షిణమున, తరువాత ఉత్తర దిక్కున కనాను అంతటా కూటమిలు ఏర్పడిన విధానమును మన రచయిత పరిచయం చేశాడు.

రెండు కూటమిల మీద ఇశ్రాయేలు సాధించిన విజయములను మనము సమీక్షించుచుండగా, మరొకసారి మనము ఈ భాగము యొక్క నిర్మాణము మరియు విషయములను, తరువాత దీని యొక్క వాస్తవిక అర్థమును క్లుప్తంగా చూద్దాము. నిర్మాణము మరియు విషయములను అవలోకనము చేస్తూ ఆరంభిద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## నిర్మాణము మరియు విషయములు

9-12 అధ్యాయములలో ఇవ్వబడిన, రెండు కూటమిల మీద ఇశ్రాయేలు యొక్క విజయములు, కొంత గజిబిజిగా ఉండవచ్చు, ఎందుకంటే ఈ అధ్యాయములలో ఎంతో విభిన్నమైన సాహిత్యము ఉన్నది. అయితే ఈ విభాగము నాలుగు ప్రధానమైన భాగములుగా విభజించబడుతుంది అని గ్రహించుట సహాయకరముగా ఉంటుంది.

### కూటమిల యొక్క అవలోకనము

9:1, 2లోని మొదటి భాగము, ఇశ్రాయేలుకు విరోధముగా నిలువబడిన కూటమిలను గూర్చి ఒక క్లుప్త అవలోకనమునిస్తుంది. తరువాత అధ్యాయములలో ఏమి జరుగుతుందో ఇది క్లుప్తంగా పరిచయం చేస్తుంది. “యొర్దాను అవతలనున్న... రాజులందరు యెహోషువతోను ఇశ్రాయేలీయులతోను యుద్ధము చేయుటకు కూడివచ్చిరి” అని ఈ వచనములన్నీ మనకు తెలియజేస్తాయి.

### విజయముల అవలోకనము

11:16-12:24లో ఉన్న కూటమిలను గూర్చిన కథనములోని నాల్గవ మరియు చివరి భాగము, ఇశ్రాయేలు సాధించిన విజయముల యొక్క రెండింతల అవలోకనమును ఇచ్చుట ద్వారా ఈ ఆరంభ పరిచయమును సమతుల్యం చేస్తుంది. ఆరంభించుటకు, 11:16, 23 యొర్దానుకు ఇవతల దక్షిణమున మరియు ఉత్తరమున సాధింపబడిన విజయముల యొక్క సంపూర్ణ శ్రేణి మీద దృష్టి పెడతాయి. దేవుడు నాశనము చేయమని అతని ఆజ్ఞాపించిన ప్రతిదానిని యెహోషువ నాశనం చేశాడు అని ఈ నివేదిక తెలియజేస్తుంది. మరియు 23వ వచనములో అది ఈ మాటలతో ముగుస్తుంది: “అప్పుడు యుద్ధము లేకుండ దేశము సుభిక్షముగా నుండెను.” దీని తరువాత, 12:1-24లో, రాజులను గూర్చి మరియు యొర్దానుకు అవతల మరియు యొర్దానుకు ఇవతల జయములు పొందుట ద్వారా ఇశ్రాయేలు స్వాధీనము చేసుకున్న భూములను గూర్చి ఒక పట్టికనిస్తూ మన రచయిత తన గ్రంథములోని ఈ విభాగమును ముగిస్తాడు.

### దక్షిణ కూటమి మీద విజయములు

ఈ గ్రంథము యొక్క మూలాలలో, మనము రెండు ప్రధానమైన భాగములను కనుగొంటాము. 9:3-10:43లో ఉన్న మొదటి భాగములో మన రచయిత దక్షిణ కూటమి మీద ఇశ్రాయేలు సాధించిన విజయములను నివేదించాడు. ఈ అధ్యాయములు 9:3—27లో గిబియోనీయులతో చేసిన సమస్యాత్మకమైన ఒప్పందముతో ఆరంభమౌతాయి. కనాను దేశమునకు నడిబొడ్డున నివసించిన గిబియోనీయులు, కనాను దేశము యొక్క వెలుపల నుండి వచ్చామని చెబుతూ సమాధాన ఒప్పందమును చేసుకొని ఇశ్రాయేలును మోసం చేశారు. మరియు ఈ ఒప్పందము వాగ్దాన దేశములోని దక్షిణ భాగములో ఒక పెద్ద వివాదమునకు కారణమైయ్యింది.

10:1-15లో ఉన్న పెద్ద వివాదము ఇశ్రాయేలు సాధించిన ఆరంభ దక్షిణ విజయమునకు దారితీసింది. ఈ వచనములలో, యెరూషలేము రాజు ఐదుగురు దక్షిణ రాజుల ఒక కూటమిని ఏర్పాటు చేసి గిబియోనీయుల మీద దాడికి రాగా, వారు యెహోషువ సహాయమును కోరారు. వారు చేసుకొనిన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఒప్పందము కారణంగా, ఇశ్రాయేలు గిబియోనీయులకు సహాయము చేయుటకు కట్టుబడియుండినది. మరియు ఈ ఆరంభ దక్షిణ యుద్ధములో దేవుడు యెహోషువకు ఒక ఆశ్చర్యకరమైన విజయమును అనుగ్రహించాడు. తరువాత, యెహోషువ 10:16-43లో, యెహోషువ దక్షిణ ప్రాంతములో సాధించిన వివిధ విజయములను, అనగా దక్షిణ కూటమి ఏర్పడిన ప్రాంతములలోని పలు చోట్ల అతడు సాధించిన విజయముల నివేదికను రచయిత క్లుప్తంగా తెలియపరచాడు. 10:40లో మన రచయిత సూచించినట్లు, "అప్పుడు యెహోషువ... వాటి రాజులందరిని జయించెను."

### ఉత్తర కూటమి మీద విజయములు

మన గ్రంథములోని ఈ విభాగములో తరువాత ముఖ్య భాగము 11:1-15లో ఉన్నది. ఇక్కడ, ఉత్తర కూటమి మీద ఇశ్రాయేలు సాధించిన విజయములను మన రచయిత తెలియజేశాడు. ఈ భాగములో కూడా దక్షిణ ప్రాంతములో యెహోషువ సాధించిన విజయములకు పోలిన విజయములే ఉన్నాయిగాని, నివేదిక మాత్రం చిన్నగా ఉన్నది. 1-11 వచనములలో, హాసోరు రాజు ఇశ్రాయేలుకు విరోధముగా కూటమిని ఏర్పాటు చేశాడు. ఈ కూటమిలో "సముద్రతీరమందలి యిసుకరేణువులంత విస్తారముగా... సైనికులుండిరి" అని 11:4లో మనము చదువుతాము. అయితే ఉత్తర కూటమి మీద కూడా దేవుడు ఇశ్రాయేలుకు జయమునిచ్చాడు. కాబట్టి, 11:12-15లో, ఉత్తర ప్రాంతములన్నిటిలో యెహోషువ సాధించిన నిర్ణయాత్మక విజయముల సారాంశమును మనము చూస్తాము.

రెండు కూటమిల మీద ఇశ్రాయేలు సాధించిన విజయముల యొక్క నిర్మాణమును మరియు విషయములను మనస్సులో ఉంచుకొని, కొద్దిసేపు ఈ అధ్యాయముల యొక్క వాస్తవిక అర్థమును మనము ధ్యానించాలి.

## వాస్తవిక అర్థము

ఇంతకు ముందు మనము చూసినట్లు, యెరికో, హాయి పట్టణముల మీద ఇశ్రాయేలు సాధించిన విజయములు వాస్తవిక శ్రోతలకు ఎన్నో విషయములను నేర్పించాయి. అయితే తరువాత తరములలో నివసించుచుండిన ఈ శ్రోతలు చాలా సులుభంగా ఈ ఉదాహరణలను త్రోసిపుచ్చే అవకాశము ఉన్నదని రచయిత గ్రహించాడు. ఇవి కేవలం ఏక పట్టణములైయున్నాయి మరియు పోల్చి చూస్తే తక్కువమంది విరోధులు ఉన్నారు, మరియు మన శ్రోతలు ఎదుర్కొనిన విరోధులు బలమైన కూటమిలు కలిగి గొప్ప సైన్య సమూహములు గలవారైయున్నారు. కాబట్టి, ఈ పరిస్థితులలో తన వాస్తవిక శ్రోతలను ప్రోత్సహించుటకు, యెహోషువ తన దినములలో కూటమిలకు విరోధముగా సాధించిన పెద్ద విజయముల వైపుకు మన రచయిత శ్రోతల దృష్టిని ఆకర్షించాడు.

రెండు కూటమిల మీద ఇశ్రాయేలు సాధించిన జయములను గూర్చిన కథనము మనము ఇంతకు ముందు అధ్యాయములలో చూసిన ఐదు అంశములలో నాలుగు అంశములను ఉద్ఘాటిస్తుంది.

### దైవిక అధికారము

మొదటిగా, ఈ సన్నివేశముల వెనుక ఉన్న దైవిక అధికారమును మనము చూస్తాము. ఉదాహరణకు, దక్షిణ ప్రాంతములో ఆరంభ విజయము సాధించిన సందర్భములో 10:8లో మనము ఇలా

చదువుతాము, “అప్పుడు యెహోవా… నీ చేతికి వారిని అప్పగించియున్నాను… అని యెహోషువతో సెల[విచ్చెను].” మరొక ఉదాహరణగా, ఉత్తర ప్రాంతముల మీద విజయములను సాధించినప్పుడు “యెహోషువ చేసిన కార్యములన్నిటిని యెహోవా యెహోషువతో సెలవిచ్చినట్లు” చేసెను అని 11:9లో మనము చూస్తాము. మరలా మరలా, ఈ అధ్యాయములు ఇశ్రాయేలుకు నాయకత్వము వహించుటకు యెహోషువ దైవికముగా నియమించబడ్డాడు అని ఉద్ఘాటిస్తాయి. వాస్తవిక శ్రోతలు తమ దినములలో సంఘర్షణలను ఎదుర్కొనుచుండగా యెహోషువ ఈ కూటమిల మీద సాధించిన గొప్ప విజయములు వారికి మార్గదర్శకమును అందించిన విధానమును వారు అర్థము చేసుకొనుటకు ఇవ్వబడినవి.

## మోషే ధర్మశాస్త్రము యొక్క ప్రామాణికత

రెండవదిగా, రెండు కూటమిల మీద ఇశ్రాయేలు సాధించిన విజయములు మోషే ధర్మశాస్త్రము యొక్క ప్రామాణికతను కూడా ఉద్ఘాటించాయి. ఉదాహరణకు, 9:14లో మనము చదువు గిబోయోనీయుల ఒప్పందమును గూర్చిన వృత్తాంతములో, “ఇశ్రాయేలీయులు యెహోవాచేత సెలవుపొంద[లేదు]” కాబట్టి వారు మోసము చేయబడ్డారు. ద్వితీ. 17:9 వంటి వాక్యభాగములలో మోషే సెలవిచ్చిన ప్రకారము వారు యాజకుల నుండి సెలవును పొందకుండా దేవునికి అవిధేయతను చూపారు. అయితే, యెహోషువ 9:20లో, “మనము [గిబియోనీయులతో] చేసిన ప్రమాణమును” అనుసరించి యెహోషువ మోషే ధర్మశాస్త్రమును నిలబెట్టాడు.

అంతేగాక, యెహోషువ సాధించిన విశాలమైన దక్షిణ విజయముల సారాంశములో, “ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా ఆజ్ఞాపించినట్లు” ఊపిరి పీల్చుకొనుచున్న సమస్తమును హతమార్చుట ద్వారా యెహోషువ మోషే ఆజ్ఞలను పాటించాడు అని 10:40లో మనము చదువుతాము. ఇదే విధముగా, ఉత్తర దిక్కున అతడు విజయములను సాధించినప్పుడు, 11:12లో, యెహోషువ “యెహోవా సేవకుడైన మోషే ఆజ్ఞాపించినట్లు వారిని నిర్మూలము చేసెను.” 11:15లో, యెహోషువా “యెహోవా మోషేకు ఆజ్ఞాపించిన వాటన్నిటిలో నొకటియు చేయక విడువలేదు.” మరియు కనానులో యెహోషువ సాధించిన విజయముల యొక్క చివరి అవలోకనములో, 11:20లో, “యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు” యెహోషువ చేశాడు.

మోషే ధర్మశాస్త్రమునకు నమ్మకముగా ఉన్నట్లయితే జయము వారికే కలుగుతుంది అని ప్రతి తరములోని ఇశ్రాయేలీయులకు జ్ఞాపకము చేయుటకు ఈ అంశము ఉద్ఘాటించబడింది. యెహోషువ దినములలో వలెనే, వారి దినములలో ధర్మశాస్త్రమునకు విధేయత చూపుట విజయమునకు మూలమైయుండెను.

## దేవుని అసాధారణమైన శక్తి

మూడవదిగా, రెండు కూటమిల మీద ఇశ్రాయేలు సాధించిన విజయములు దేవుని అసాధారణమైన శక్తికి ఫలితములుగా ఉన్నాయని మనము నేర్చుకుంటాము. ఆరంభ దక్షిణ విజయమును సాధించిన సందర్భములో తెలియజేయబడినట్లు, 10:10లో దేవుడు స్వయంగా “ఇశ్రాయేలీయుల యెదుట [కూటమిని] కలవరపరి[చాడు].” 11వ వచనములో, “యెహోవా ఆకాశము నుండి గొప్ప వడగండ్లను వారిమీద పడవేసెను.” మరియు 13వ వచనములో, ఇశ్రాయేలు విజయమును



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సాధించుటకుగాను "సూర్యుడు ఆకాశమధ్యమున నిలి[చెను]." ఈ అసాధారణమైన పాలుపంపులు 14వ వచనములో "యెహోవా ఇశ్రాయేలీయుల పక్షముగా యుద్ధము చేసెను" అని రచయిత ఆశ్చర్యముతో వ్యాఖ్యానించునట్లు చేశాయి. మరియు దక్షిణ దిక్కున ఇశ్రాయేలు సాధించిన విశాలమైన విజయములు కొనసాగుచుండగా, 10:21 ప్రకారం, దేవుని శక్తి ఎంత భయమును వ్యాపింపజేసింది అంటే, "ఇశ్రాయేలీయులకు విరోధముగా ఒక మాటయైన ఆడుటకు ఎవనికిని గుండె చాలకపోయెను." "మీ శత్రువులందరికీ యెహోవా వీరికి చేసినట్టు చేయును" అని 10:25లో యెహోషువ ధైర్యముగా ప్రవచించాడు. మరియు 10:42లో " ఇశ్రాయేలు దేవుడైన యెహోవా ఇశ్రాయేలీయుల పక్షముగా యుద్ధము చేయుచుండెను" అని చెబుతూ రచయిత తన సారాంశమును ముగించాడు.

దేవుని అసాధారణమైన శక్తి అను ఈ అంశము ఇశ్రాయేలు ఉత్తర దిక్కున సాధించిన విజయములలో కూడా కనబడుతుంది. ఉదాహరణకు, "ఇశ్రాయేలీయుల చేత సంహరింపబడినవారినిగా నేను వారినందరిని అప్పగించెదను" అని 11:6లో దేవుడు యెహోషువకు నిశ్చయతనిచ్చాడు. తరువాత, కూటమిల మీద సాధించిన విజయముల యొక్క అంతిమ అవలోకనముగా, 11:20లో మనము ఇలా చదువుతాము, ఇశ్రాయేలు యొక్క విరోధులు అపజయము పొందుటకుగాను "యెహోవా వారి హృదయములను కఠినపరచియుండెను."

సంఘర్షణ సమయములో తన వాస్తవిక శ్రోతలు ఎన్నడు కూడా తమ సొంత శక్తి మీద ఆధారపడకూడదు అని మరలా మరలా నిర్ధారించుటకు మన రచయిత ఈ అంశము పునరావృతమగునట్లు తన గ్రంథమును రూపొందించాడు. దేవుడు అసాధారణమైన రీతిలో తన పక్షమున పాలుపంచుకుంటాడు అనునది తమ విరోధుల మీద తాము విజయము సాధిస్తాము అనుటకు నిరీక్షణ అయ్యున్నది.

> యెహోవా తన అధికారము మరియు అసాధారణమైన శక్తి ద్వార యెహోషువ కొరకు మరియు ఇశ్రాయేలు కొరకు విజయమును సాధించాడు. యెహోవా "భూమిని ఇచ్చెను," లేక "భూమిని చేతికి అప్పగించెను" అను వ్యక్తీకరణలు యెహోషువ గ్రంథములో అనేకచోట్ల పునరావృతమైయ్యాయి మరియు ఇవి హెబ్రీ భాషలో ఒకే క్రియాపదమైయున్నాయి. విరోధులను యెహోషువ చేతులకు అప్పగించినది యెహోవాయే. ఇశ్రాయేలుకు భూమిని ఇచ్చినది ఆయనే. యెహోవా సర్వశక్తిగలవాడని, విరోధులను జయించువాడు ఆయనే అని ఉద్ఘాటించుటకు ఇది పునరావృతం చేయబడింది...అమోరీయుల రాజులు గిబియోను ప్రజల చుట్టూ చేరినప్పుడు, ఈ రాజులను ఎదుర్కొనుటకు గిబియోను ప్రజలు యెహోషువ యొక్క సహాయమును కోరారు, అక్కడ యెహోషువ 10:11లో మనము ఇలా చదువుతాము:
>
> మరియు వారు ఇశ్రాయేలీయుల యెదుటనుండి బేత్ హోరోనుకు దిగిపోవు త్రోవను పారిపోవుచుండగా, వారు అజేకాకు వచ్చువరకు యెహోవా ఆకాశమునుండి గొప్ప వడగండ్లను వారిమీద పడవేసెను గనుక వారు దానిచేత చనిపోయిరి.

ఇశ్రాయేలీయులు కత్తివాత చంపిన వారికంటె ఆ వడగండ్లచేత చచ్చినవారు ఎక్కువమంది యయిరి (యెహోషువ 10:11).

ఇక్కడ యెహోవా అధికారము ఉద్ఘాటించబడినది. ఈ సన్నివేశము ద్వారా ఆయన తన అధికారమును బయలుపరచాడు — ఆయన విరోధుల మీద రాళ్లను, వడగండ్లను పడవేశాడు, మరియు ఇశ్రాయేలీయులు ఖడ్గము చేత చంపిన వారి కంటే ఎక్కువమంది యెహోవా సూటిగా జోక్యము చేసుకొనుట వలన చచ్చారు... కాబట్టి, ఇక్కడ కలిగిన విజయము ఈ సన్నివేశములలో యెహోవా సూటిగా పాలుపంచుకొనుట ద్వారా కలిగిన అసాధారణమైన విజయమైయున్నది. అన్ని విషయములు మరియు అన్ని పరిస్థితుల మీద సంపూర్ణమైన శక్తి మరియు అధికారము కలిగియున్న మన సర్వశక్తిగల దేవుని గూర్చి ఇది ఒక అద్భుతమైన విషయమును తెలియజేస్తుంది.

— రెవ. షెరిఫ్ గెండి, అనువాదము

## ఇశ్రాయేలువారందరు

రెండు కూటమిల మీద ఇశ్రాయేలు సాధించిన విజయములను గూర్చి అతడిచ్చిన కథనము అంతటా, మన రచయిత నాల్గవ అంశమును కూడా ఉద్ఘాటించాడు: ఇశ్రాయేలువారందరి పాలుపంపులు. గిబియోను దగ్గర ఆరంభములో సాధించిన దక్షిణ విజయములో, 10:7లో "యెహోషువయును అతనియొద్దనున్న యోధులందరును పరాక్రమముగల శూరులందరును గిల్గాలునుండి బయలుదేరిరి" అని మనము చూస్తాము. యెహోషువతో కలసి "ఇశ్రాయేలీయులందరు" యుద్ధము నుండి తిరిగివచ్చారు అని 10:15లో మనము నేర్చుకుంటాము. విశాలమైన దక్షిణ విజయములను గూర్చిన నివేదికలో, "జనులందరు" యెహోషువతో ఉండిరి అని 10:21 ప్రస్తావిస్తుంది. మరియు 10:24లో, యెహోషువ "ఇశ్రాయేలీయులులందరిని" పిలిపించాడు. ఈ అంశము యొక్క ప్రాముఖ్యతను మనము 10:29-38లో కూడా చూస్తాము. అక్కడ మన రచయిత, "యెహోషువ మరియు ఇశ్రాయేలీయులందరు" అని ఐదు సార్లు ప్రస్తావించాడు. మరియు 10:43లో "ఇశ్రాయేలీయులందరు" యెహోషువతో కలసి తిరిగివచ్చుట ద్వారా ఈ భాగము అంతా ముగుస్తుంది. చివరిగా, ఇశ్రాయేలు యొక్క ఉత్తర దిక్కు విజయములలో, "యెహోషువయు అతనితో కూడా ఉన్న యోధులందరును" కలిసియున్నారని 11:7లో మన రచయిత తెలియపరచాడు.

ఇశ్రాయేలు గోత్రములు ఐక్యతతో నిలబడు విషయములో తరచుగా విఫలమైన విషయము యెహోషువ గ్రంథ రచయితకు తెలుసు. కాబట్టి, వారు ఐక్యత కలిగియున్నప్పుడు యెహోషువ దినములలో ఇశ్రాయేలుకు కలిగిన ఆశీర్వాదములను అతడు ఉద్ఘాటించాడు. వాస్తవిక శ్రోతలు తమ దినములలో తన విరోధులను ఎదుర్కొనుచుండగా ఐక్యతతో నిలిచియుండాలని ఇది వారికి పిలుపునిచ్చింది.

ఇశ్రాయేలు యొక్క విజయవంతమైన స్వాధీనములలో విజయము కొరకు సన్నాహములు, రెండు పట్టణముల మీద విజయములు మరియు రెండు కూటమిల మీద విజయములు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

భాగమైయున్నాయని చూశాము కాబట్టి, మన పాఠంలోని చివరి విషయమును ఇప్పుడు చూద్దాము: ఇశ్రాయేలు భూమిని స్వాధీనము చేసుకొనుటను గూర్చిన ఈ నివేదిక యొక్క క్రైస్తవ అనువర్తనము.

## క్రైస్తవ అనువర్తనము

చరిత్ర అంతటిలో, యెహోషువ గ్రంథమును అధ్యయనము చేయుచున్నప్పుడు సద్భావనగల క్రైస్తవులు అనేకమంది కొన్ని తీవ్రతలకు వెళ్లారు. కొందరు దీనిని మనకు అసలు సంబంధము లేని పాత నిబంధన విశ్వాసములోని భాగము అని తిరస్కరించారు. ఇతరులు క్రీస్తు కొరకు ఆయుధములను పట్టుకొనుటను సమర్థించారు. అయితే ఇశ్రాయేలు స్వాధీనపరచుకొనుటకు యేసు నెరవేర్పుగా ఉన్నాడు అని క్రొత్త నిబంధన బోధించుచున్న విషయమును మనము మనస్సులో ఉంచుకొనినప్పుడు, యెహోషువ గ్రంథములోని ఈ భాగము యొక్క క్రైస్తవ అనువర్తనమును గూర్చి ఒక సరియైన దృక్పథమును మనము కలిగియుండవచ్చు.

మనము మునుపటి పాఠంలో నేర్చుకొనిన విషయముల మీద నిర్మించుట ద్వారా క్రైస్తవ అనువర్తనము పట్ల ఉండవలసిన ధోరణిని మేము తెలియజేయగోరుచున్నాము: రాజ్యము యొక్క ఆరంభములో క్రీస్తు ఇశ్రాయేలు భూమిని స్వాధీనపరచుకొనుటను నెరవేర్చాడు. రాజ్యము యొక్క కొనసాగింపులో ఆయన దానిని నెరవేర్చుచున్నాడు. మరియు రాజ్యము యొక్క నెరవేర్పులో ఆయన దానిని పూర్తిగా నెరవేర్చుతాడు. ముందుగా క్రీస్తు రాజ్యము యొక్క ఆరంభమును చూద్దాము.

### ఆరంభము

మొత్తం మీద, యెహోషువ దినములలో ఇశ్రాయేలు భూమిని స్వాధీనము చేసుకొనుట, సాతాను మీద మరియు వానిని అనుసరించువాని మీద కొనసాగుచున్న దేవుని వైరము విషయములో ఒక విశేషమైన ప్రగతిని సూచిస్తుంది. అయితే యేసు యొక్క మొదటి రాకడతో, రాజ్యము యొక్క ఆరంభములో ఆయన, ఆయన మొదటి శతాబ్దపు అపొస్తలులు మరియు ప్రవక్తలు ఇంకా ఎక్కువ జయమును పొందారు. యేసు మరియు ఆయన అపొస్తలులు సాతానును మరియు దురాత్మలను గద్దించి, వాటిని జయించారు అని సువార్తలు మరియు అపొస్తలుల కార్యముల గ్రంథము బోధిస్తున్నాయి. లూకా 10:8లో, తన శిష్యులు దయ్యములను వెళ్లగొట్టి తిరిగివచ్చినప్పుడు "సాతాను మెరుపు వలె ఆకాశమునుండి పడుట చూచితిని" అని యేసు సెలవిచ్చాడు. అంతేగాక, యేసు మరణము, పునరుత్థానము మరియు ఆరోహణము సాతానును మరియు దురాత్మలను ఓడించాయి అని కొలస్సీ. 2:15, హెబ్రీ. 2:14, 15 మరియు ఎఫెసీ 4:8 వంటి వాక్యభాగములు బోధిస్తున్నాయి. అన్యుల దేశములలో కూడా సాతానుకు విరోధముగా యుద్ధమును చేయుటకు అపొస్తలులకు ద్వారమును తెరుచుట ద్వారా యేసు యెహోషువ కంటే ఒక అడుగు ముందుకు వెళ్లాడు.

అయితే, యెహోషువకు భిన్నముగా, యేసు ఈ భూమి మీదికి వచ్చినప్పుడు పాపాత్ములైన మానవులకు విరోధముగా ఆయుధములను చేతబట్టలేదు. వాస్తవానికి, యోహాను 18:11లో, పేతురు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

చూపిన శారీరిక దూకుడును యేసు గద్దించాడు. బదులుగా, యేసు సాతాను మరియు దానిని అనుసరించువారి మీద దేవుని విజయమును తన సువార్త లేకే రాజ్యము యొక్క "శుభవార్త"లోని రెండు వైపులను ప్రకటించుట ద్వారా కొనసాగించాడు. రానున్న దేవుని తీర్పును గూర్చి ఆయన బలముగా హెచ్చరించాడు, మరియు దేవునికి సమర్పించుకొను ప్రతివారికి కనికరమును ఆయన అనుగ్రహించాడు. క్రీస్తు యొక్క సార్వత్రిక స్వాధీనములోని ఈ ఆరంభ దశను కొనసాగిస్తూ మొదటి శతాబ్దపు అపొస్తలులు మరియు ప్రవక్తలు కూడా ఇదే పని చేశారు. ప్రజల మీద శారీరిక దాడి చేయమని వారు ఏనాడు పిలుపునివ్వలేదు. బదులుగా, యేసు వలె, వారు తీర్పు మరియు రక్షణ అను సువార్త సందేశమును ప్రకటించారు.

ఇప్పుడు, క్రొత్త నిబంధన సంఘము వెలుపల ఉన్న అవిశ్వాసులను రానున్న దేవుని తీర్పును గూర్చి తరచుగా హెచ్చరిస్తుంది. అయితే *సంఘము లోపల ఉన్న* "కపట సహోదరులు" లేక అవిశ్వాసుల విషయములో కూడా రానున్న దేవుని తీర్పును గూర్చి అది హెచ్చరిస్తుంది. సంఘములో ఉన్న కపట సహోదరుల మీదికి రాబోవు శాపములను — గ్రీకు భాషలో *అనథెమ* (*ἀνάθεμα*) — గూర్చి 1 కొరింథీ. 16:22 మరియు గలతీ. 1:8 వంటి వాక్యభాగములు హెచ్చరిస్తాయి. ఈ శాపములు "నాశనము చేయబడిన" ఇశ్రాయేలీయుడైన ఆకాను మీదికి వచ్చిన తీర్పును మనకు జ్ఞాపకము చేస్తాయి. యెహోషువ గ్రంథము యొక్క సెప్టుజెంట్ వెర్షన్ లో — పురాతన గ్రీకు అనువాదము — *అనథెమ* అను పదము యొక్క ఉపపదములు, "నాశనము చేయబడుట" అను అర్థమునిచ్చు హెబ్రీ పదములైన *చరమ్* (חָרַם) మరియు *చెరెమ్* (*חֵרֶם*)ను అనువదిస్తాయి అను విషయము ద్వారా ఈ బంధము మరింత బలపరచబడుతుంది. అయితే అపొస్తలులు మరియు ప్రవక్తలు సంఘము లోపల మరియు వెలుపల ఉన్న ప్రజల మీదికి రాబోవు దేవుని తీర్పును గూర్చి హెచ్చరికలు జారీచేసినప్పటికీ, వారు రానున్న దేవుని ఉగ్రతను తప్పించుకొనుటకుగాను ప్రతి ఒక్కరు మారుమనస్సుపొందాలని కూడా పిలుపునిచ్చారు.

> యెహోషువ గ్రంథములో, ప్రజలు శపితమైయ్యారు. వారు నిషేధమును ఎదుర్కొన్నారు, మరియు దేవుని దేవుని వలె గౌరవించనందున, దేవుని ఆజ్ఞలను హత్తుకోనందున, మరియు దేవుడు ఆజ్ఞాపించిన విధముగా నడుచుకోనందున వారు సమూలముగా తుడిచివేయబడ్డారు. మరియు బైబిలు రచయితల యొక్క దృష్టికోణములో, ఇది దేవుని నీతిగల స్వభావమును, దేవుడు తన ప్రజలతో చేసిన వాగ్దానములను ఎత్తిపట్టుకుంటుంది కాబట్టి మరియు దేవుడు మాత్రమే నమ్మదగినవాడు అని మనకు చూపుతుంది కాబట్టి మంచిదిగాను, న్యాయమైనదిగాను, నీతిగాను ఉన్నది... మరియు 1 కొరింథీ. 16:22లో మరియు గలతీ 1:8లో పౌలు చెప్పిన మాటల ప్రకారం, ఒక వైపున, మీరు దేవుని ప్రేమించనియెడల, మరొక వైపున మీరు సువార్తను ప్రకటించని యెడల, దేవుని తీర్పు మీ మీదికి వస్తుంది. మరియు "వారు శాపగ్రస్తులు" అని చెప్పుట ద్వారా పౌలు దేవుని న్యాయములోని మంచితనముతో సమ్మతించుచున్నాడు. మరియు అది యేసు వచ్చి తన విరోధులందరిని నిషేధించి, దేవుని నీతిని తీసుకొని వచ్చి, దేవుని వాగ్దానములలో ఉన్న సత్యమును ఎత్తిపట్టుకొను ప్రభుయైన యేసు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యొక్క అంతిమ రాకడ కొరకు ఎదురుచూచుట అయ్యున్నది. మరియు ప్రభువును ప్రేమించు ప్రజలు, దేవుని న్యాయము ఘనపరచబడుటను మరియు మహిమపరచబడుటను చూడగోరుచున్నారు, మరియు దేవుడు తన వాక్యములోని సత్యమును చూపుట వారు చూడగోరుచున్నారు.

— డా. జేమ్స్ ఎమ్. హామిల్టన్

ఈ మౌలిక ఆలోచనలను మనము మనస్సులో ఉంచుకొనినప్పుడు, యెహోషువ గ్రంథములోని ఈ విభాగములో ఉన్న ఐదు ప్రధానమైన అంశములు క్రీస్తు రాజ్యము యొక్క ఆరంభములో ఎలా నెరవేర్చబడినవో చూచుటకు మనకు అనేక అవకాశములు లభిస్తాయి. యెహోషువ భూమిని స్వాధీనపరచుకొనుట దైవిక అధికారముతో నడిపింపబడినట్లే, యేసు మరియు ఆయన అపొస్తలులు మరియు ప్రవక్తలు సాధించిన విజయములు కూడా దైవిక అధికారముతో నడిపించబడ్డాయి. యెహోషువ దినములలో ఇశ్రాయేలు భూమిని స్వాధీనపరచుకొనుట దేవుని నిబంధనలో నాటబడియుండినట్లే, యేసు మరియు ఆయన అపొస్తలులు సాధించిన విజయములు కూడా క్రొత్త నిబంధనలో నాటబడియున్నవి. మోషే ధర్మశాస్త్రము యొక్క ప్రామాణికతకు విధేయత చూపుట యెహోషువ సాధించిన విజయములకు కారణమైయుండినట్లే, యేసు మరియు ఆయన అపొస్తలులు సాధించిన విజయములు కూడా మోషేకు మరియు మోషే తరువాత దేవుడు పరిపూర్ణమైన ప్రత్యక్షతకు విధేయత చూపుట మీద ఆధారపడియుండినవి. యెహోషువ మరియు ఇశ్రాయేలు దేవుని యొక్క అసాధారణమైన శక్తి మీద ఆధారపడినట్లే, యేసు మరియు ఆయన అపొస్తలులు సాధించిన విజయములు కూడా దేవుని యొక్క అసాధారణమైన శక్తి మీద ఆధారపడియుండినవి. మరియు యెహోషువ భూమిని స్వాధీనము చేసుకొనుటలో ఇశ్రాయేలువారందరు పాలుపంచుకొనినట్లే, తనతో కలవమని ఇశ్రాయేలులో ఉన్న ప్రజలందరికీ యేసు పిలుపునిచ్చాడు. పెంతెకొస్తు దినమున, దుష్టత్వమునకు విరోధముగా ఆయన చేయుచున్న యుద్ధములో సర్వలోకములో ఉన్న యూదులు ఆయనతో కలిసారు. మరియు యేసు అపొస్తలులు మరియు ప్రవక్తలు ఆదిమ సంఘమునకు అధిక సంఖ్యలో అన్యులను కూడా చేర్చారు.

ఇశ్రాయేలు యొక్క విజయవంతమైన స్వాధీనముల యొక్క క్రైస్తవ అనువర్తనము క్రీస్తు రాజ్యము యొక్క ఆరంభములో నెరవేర్చబడింది అని చూశాము కాబట్టి, ఇప్పుడు రాజ్యము యొక్క కొనసాగింపులో క్రీస్తులో దాని యొక్క కొనసాగు నెరవేర్పును మనము చూడవలసియున్నది.

## కొనసాగింపు

1 కొరింథీ. 15:25 ప్రకారం, "తన శత్రువులందరిని తన పాదముల క్రింద ఉంచువరకు" యేసు పరలోకము నుండి పాలిస్తాడు. మరియు గత రెండు వేల సంవత్సరముల కాలములో, ఇంచుమించు భూమి మీద ఉన్న ప్రతి దేశములో తన సంఘము యొక్క పరిచర్య ద్వారా ఆయన విజయవంతముగా తన సార్వత్రిక స్వాధీనమును కొనసాగించాడు. అయితే, అదే సమయములో, సంఘము పశ్చాత్తాపము, నిబంధనా నూతనీకరణ మరియు కృపా మార్గములను నిర్లక్ష్యం చేసినప్పుడు అనేక ఎదురుదెబ్బలను

అనుభవించింది. కాబట్టి, అనుదినము ఆత్మ శక్తిలో క్రీస్తు పనిని ముందుకు కొనసాగించాలని క్రొత్త నిబంధన మనకు పిలుపునిస్తుంది.

ఒక వైపున, యేసు, ఆయన అపొస్తలులు మరియు ప్రవక్తలు చేసినట్లు సాతానుతో మరియు దురాత్మలతో సంపూర్ణముగా పోరాడుతూ మనము ఆత్మీయ పోరాటమును కొనసాగించాలి. ఎఫెసీ. 6:13-18 ప్రకారం, మనము "దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొ[ని] ... సత్యమను దట్టి ... నీతియను మైమరువు ... సమాధాన సువార్త ... విశ్వాసమను డాలు ... రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మఖడ్గమును ధరించుకొ[ని]... ఆత్మవలన ప్రతి సమయమునందును ప్రతి విధమైన ప్రార్థనను విజ్ఞాపననుచే[యవలెను]." కనానును స్వాధీనము చేసుకొనుటకు ఇశ్రాయేలు సరియైన రీతిలో సిద్ధపడిన విధముగానే మనము కూడా ఆత్మీయ పోరాటం కొరకు సరియైన రీతిలో సిద్ధపడాలి.

ఒక వైపున, యేసు మరియు ఆయన అపొస్తలులు చేసినట్లు మనము మానవులతో సంభాషించుట కొనసాగించాలి. క్రీస్తు మార్గములను ఎదురించువారిని మనము వ్యతిరేకిస్తాము, కాని శారీరిక దాడులను చేయము. బదులుగా, క్రైస్తవ సువార్త యొక్క తీర్పును మరియు కనికరమును మనము ప్రకటిస్తాము. విశ్వసించని లోకము మీదికి వచ్చుచున్న దేవుని తీర్పును గూర్చి మనము హెచ్చరిస్తాము. దేవుని నిబంధనను ఉల్లంఘించినప్పుడు ఇశ్రాయేలీయుడైన ఆకానును యెహోషువ ముందుగానే హెచ్చరించినట్లు, సంఘములో ఉన్న కపట సహోదరులకు రానున్న తీర్పును గూర్చి మనము హెచ్చరిస్తాము. 2 కొరింథీ. 10:5లో, పౌలు తన సొంత పరిచర్యను గూర్చి మాట్లాడుతూ, "వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును" పడద్రోయుచున్నాము అని పలికాడు. అయితే మారుమనస్సుపొంది క్రీస్తుకు సమర్పించుకున్న ప్రతి ఒక్కరికి మనము రక్షణ అను నిరీక్షణను ప్రకటిస్తాము.

క్రీస్తు రాజ్యము యొక్క కొనసాగింపు పట్ల ఈ ధోరణి, యెహోషువ భూమిని స్వాధీనము చేసుకొనిన నివేదికను మన అనుదిన జీవితములకు అనువర్తించుకొనుటకు మార్గమును తెరుస్తుంది. ఇశ్రాయేలు దైవిక అధికారముతో నడిపింపబడినట్లు, క్రీస్తు రాజ్యమును వ్యాపింపజేయుచుండగా మీరు నేను దేవుని అధికారముతో నడిపింపబడాలి. విజయమును గూర్చి ఇశ్రాయేలు కలిగియుండిన నిశ్చయత దేవుని నిబంధన మీద ఆధారపడియుండినట్లే, క్రీస్తులో క్రొత్త నిబంధన మూలముగా మనము మరి ఎక్కువ నిశ్చయతను కలిగియుండవచ్చు. యుద్ధములో ఇశ్రాయేలు సాధించిన విజయము మోషే ధర్మశాస్త్రము యొక్క ప్రామాణికతకు వారు సమర్పించుకొనుట మీద ఆధారపడియుండినట్లే, మన క్రైస్తవ యుద్ధములలో మనము సాధించు విజయము లేఖనము *అంతటి* యొక్క, అనగా పాత మరియు క్రొత్త నిబంధనల యొక్క ప్రామాణికతకు మనము సమర్పించుకొను విధానము మీద ఆధారపడుతుంది. దేవుని యొక్క అసాధారణమైన శక్తి ద్వారా ఇశ్రాయేలు భూమిని స్వాధీనపరచుకొను ప్రక్రియలో జయము పొందినట్లే, నేడు మన విజయములు కూడా దేవుని ఆత్మ కార్యము అను అసాధారణమైన శక్తి ద్వారా సాధ్యమవుతాయి. మరియు యెహోషువ దినములలో భూమిని స్వాధీనపరచుకొనుటలో ఇశ్రాయేలీయులందరు పాలుపంచుకొనవలసియుండిన విధముగాను, నేడు మన యుద్ధములను మనము ప్రతి గోత్రము మరియు భాష మరియు దేశమునకు చెందిన ఒకే ప్రజగా పోరాడవలసియున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఇశ్రాయేలు భూమిని స్వాధీనపరచుకొనుట యొక్క క్రైస్తవ అనువర్తనము క్రీస్తు రాజ్యము యొక్క ఆరంభములో మరియు రాజ్యము యొక్క కొనసాగింపులో చేసిన విషయములను గూర్చిన అవగాహనను మాత్రమే కలిగియుండదు. తన రాజ్యము యొక్క నెరవేర్పులో క్రీస్తు తిరిగివచ్చు దినము కొరకు మన నిరీక్షణలను బలపరచు విధముగా కూడా మనము యెహోషువను గూర్చిన నివేదికను అనువర్తిస్తాము.

## నెరవేర్పు

యేసు తిరిగివచ్చినప్పుడు, ఆయన విజయుడైన రాజుగా వస్తాడని క్రొత్త నిబంధన చాలా ఖచ్చితముగా మనకు బోధిస్తుంది. ప్రకటన 19:11లో యోహాను చూసిన దర్శనములో, యేసు "నీతినిబట్టి విమర్శచేయుచు యుద్ధము జరిగించుచున్నాడు" అని చూశాడు. మరియు ఆ దినమున, యేసు సాధించు అంతిమ విజయము క్రీస్తు యొక్క సార్వత్రిక స్వాధీనమును గూర్చిన అంతిమ నిరీక్షణను నెరవేర్పులోనికి తెస్తుంది. యెహోషువ దినములలో జరిగిన ప్రతి నాశన కార్యమును యేసు అధిగమిస్తాడు. మరియు తన దినమున యెహోషువ ఇశ్రాయేలు ప్రజలకు తెచ్చిన ప్రతి అనుకూలమైన లాభమును ఆయన అధిగమిస్తాడు.

ఒక వైపున, క్రీస్తు తిరిగివచ్చినప్పుడు, సాతాను సమూలంగా ఓడించబడతాడు. మనకు హాని కలిగించుటకు మరియు మనలను మోసము చేయుటకు వానికి ఎలాంటి శక్తి ఉండదు. రోమా. 16:20లో అపొస్తలుడైన పౌలు వ్రాసినట్లు, "సమాధాన కర్తయగు దేవుడు సాతానును మీ కాళ్లక్రింద శీఘ్రముగా చితుక త్రొక్కించును." మరొక వైపున, తిరుగుబాటు చేయు మానవుల మీద దేవుడు చూపు కనికరము ముగించబడుతుంది. ప్రకటన 21:8లో యేసు స్వయంగా సెలవిచ్చినట్లు, వారు " అగ్ని గంధకములతో మండు గుండములో పాలుపొందుదురు." మరియు సాతానును సేవించువారు భూమి మీద నుండి తొలగించబడిన తరువాత, క్రీస్తుకు సమర్పించుకొనిన ప్రతి మానవుడు క్రొత్త ఆకాశము మరియు క్రొత్త భూమి మీద నిత్య రక్షణ అను మహిమగల విజయమును ఆస్వాదిస్తాడు.

> మనము గొప్ప సంఘర్షణ, ఉద్రిక్తత, శ్రమ, హింస మధ్య నివసిస్తాము, కాబట్టి ఇవన్నీ ఎలా మార్పు చెందుతాయి? అని మనము ప్రశ్నించుట స్వాభావికమే. యేసు యొక్క రాక ఆయన మొదటి రాకడ కంటే భిన్నముగా ఉంటుంది అని, మరియు ఆయన రాకడ ముగింపును తెస్తుంది అని, న్యాయమును గూర్చిన ప్రశ్నలకు అంతమును తీసుకొని వస్తుంది అని, సమస్తము సరిచేయబడుతుంది అని మేము ఉద్ఘాటించగోరుతున్నాము. ఒక విధముగా, మనము దానిని చూడకపోయినను దానిని నమ్ముచున్నాము. దేవుడు దేవుడైయున్నాడు కాబట్టి, "అంత్య కాలము"లో అనగా ఈ భ్రష్టమైన స్థితిలో సర్వజీవుల అనుభవము యొక్క ముగింపులో, దేవుడు పరిపూర్ణమైన న్యాయమును జరిగిస్తాడు కాబట్టి మనము దీనిని నమ్ముచున్నాము; ఆయన దురుసుగా తీర్పు తీర్చడు. న్యాయము యొక్క ప్రమాణముల ఆధారంగా ఆయన తీర్పు తీర్చుతాడు. కాబట్టి, మరణమంతా ఓడించబడుతుంది. మన సొంత విగ్రహారాధనలన్నియు ఓడించబడతాయి.

**సమస్తము సరిచేయబడుతుంది. మరియు ఆ వాస్తవము కొరకు మానవ హృదయములో దీని కంటే ఎక్కువ ఆకాంక్షలేదు, మరియు దాని కొరకు మనము ఆకాంక్షించుట పొరపాటు కాదు, ఎందుకంటే దేవుడు రూపించిన విధముగా అది జరుగుతుంది.**

— డా. రిచర్డ్ లింట్స్

దైవిక అధికారమును యెహోషువ క్రియలను నిర్దేశించిన విధముగానే, దేవుని అధికారము గొప్పదైన మరియు ఘోరమైన యేసు రాకడ దినమును కూడా నిర్దేశిస్తుంది. యెహోషువ సాధించిన విజయము ఇశ్రాయేలుతో దేవుడు చేసిన నిబంధన మీద ఆధారపడియుండినట్లే, క్రొత్త నిబంధనలో దేవుడు చేసిన పవిత్రమైన ఒడంబడిక కారణంగా క్రీస్తు యొక్క అంతిమ విజయము కూడా నిశ్చయించబడింది. ఇశ్రాయేలు యొక్క విజయము మోషే ధర్మశాస్త్రము యొక్క ప్రామాణికతను పాటించుట మీద ఆధారపడియుండినట్లే, యేసు నిర్దోషమైనవాడు గనుక యేసు యొక్క అంతిమ విజయము కూడా సాధ్యమవుతుంది. యెహోషువ భూమిని స్వాధీనపరచుకొనుట దేవుని అసాధారణ శక్తి వలన కలిగినట్లే, యేసు రాకడ కూడా లోకము ఇప్పటి వరకు చూడని దేవుని అసాధారణమైన శక్తి యొక్క గొప్ప ప్రదర్శన అయ్యుంటుంది. మరియు యెహోషువ స్వాధీనము చేసుకొనుట ఇశ్రాయేలీయులందరి యొక్క పాలుపంచుకొనుట అను ఆదర్శమును ఎత్తిపట్టుకున్నది కాబట్టి, భూమి మీద ఉన్న ప్రతి జాతి మరియు దేశమునకు చెందిన దేవుని ప్రజలు ఆయన గొప్ప విజయమును ఒక్క ప్రజగా కలిసి జరుపుకుంటారు.

## ముగింపు

ఈ పాఠంలో, యెహోషువ గ్రంథము యొక్క మొదటి ప్రధాన విభాగము ఇశ్రాయేలు విజయవంతముగా స్వాధీనము చేసుకొనుట మీద దృష్టి పెట్టిన విధమును విశదీకరించాము. యెహోషువ గ్రంథ రచయిత, విజయము కొరకు ఇశ్రాయేలు చేసిన సన్నాహములను తెలియపరచిన విధానమును, ఇశ్రాయేలు రెండు పట్టణముల్లైన యెరికో మరియు హాయిల మీద సాధించిన విజయములను వ్యత్యాసపరచిన విధానమును, మరియు వాగ్దాన దేశములోని దక్షిణ మరియు ఉత్తర ప్రాంతములలో ఉన్న రెండు బలమైన కూటమిల మీద ఇశ్రాయేలు సాధించిన విశాలమైన విజయములను అతడు చిత్రీకరించిన విధానమును మనము చూశాము. మన గ్రంథము యొక్క మొదటి ప్రధాన విభాగము యొక్క క్రైస్తవ అనువర్తనములను మనము వివేచించగల కొన్ని మార్గములను కూడా మనము పరిశీలించాము.

వాస్తవిక శ్రోతలు తమ దినములలో యుద్ధమును ఎదుర్కొనుచుండగా, వాగ్దాన దేశమును ఇశ్రాయేలు విజయవంతమైన స్వాధీనము చేసుకొనినప్పుడు జరిగిన విషయములను జ్ఞాపకము చేస్తూ యెహోషువ గ్రంథము వారికి కొన్ని కీలకమైన దృక్కోణములను అందించింది. మరియు యెహోషువ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దినములలో ఇశ్రాయేలు సాధించిన విషయములను క్రీస్తు ఘనమైన రీతిలో నెరవేర్చుచున్న విధానములో మనము పాలుపంచుకొనుచుండగా ఈ నివేదిక మనలను కూడా నడిపిస్తుంది. క్రీస్తు ఇప్పటికే సాధించిన దాని మీద నమ్మికయుంచమని ఇది మనకు పిలుపునిస్తుంది. అనుదినము యుద్ధము చేయుటకు ఆయనను అనుసరించమని ఇది మనకు పిలుపునిస్తుంది. మరియు నేడు మనము సమస్యలను ఎదుర్కొనుచున్నప్పటికీ, క్రీస్తు తిరిగివచ్చి దుష్టత్వము మీద మరియు సృష్టియావత్తుపై అది చూపిన ప్రభావము మీద విజయవంతమైన ఆక్రమణ చేస్తాడు అని కూడా ఇది మనకు నిశ్చయతనిస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.